ABINAND GRAND
HOTELS & RESORTS
Plot No.11, Shiva Ganga Colony,
Opp. Big Bazaar, L.B. Nagar,
Hyderabad - 500 068.
Ph:040-24039994, 24039995, 24039996
www.abinandgrand.com

# నేతికేసరి

NETI KESARI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

శుక్రవారం 11 - 04 - 2025 | హైదరాబాద్ | సంపుటి: 16 | సంచిక: 71 | పేజీలు : 12 | వెల : 2/-

## ఇదీ నా బ్రాండ్



మహాత్మా గాంధీ స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో స్థాపించామని సీఎం రేవంత్ చెప్పారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే తయారవుతుందని అభిప్రాయపడ్డారు. అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్‌ను ప్రభుత్వ బ్రాండ్‌లుగా తీసుకున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాను యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా నియమించామని తెలిపారు. ఈ యూనివర్సిటీకి చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత కల్పించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు.




### ఒలంపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు
### ప్రతి నియోజకవర్గంలో రెసిడెన్షియల్ స్కూల్
### సైనిక్ స్కూల్‌కు దీటుగా పోలీస్ స్కూల్
### యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభించిన ముఖ్యమంత్రి
### వంద కోట్ల కార్పస్ ఫండ్‌కు సహకరించాలి
### కార్పొరేట్ కంపెనీలకు సీఎం రేవంత్ పిలుపు

**రంగారెడ్డి - నేటి కేసరి ప్రతినిధి**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకూ రాష్ట్రాన్ని పాలించిన ప్రతి సీఎంకు ఓ బ్రాండ్ ఉంది. తాను కూడా ఓ బ్రాండ్ క్రియేట్ చేశానకుంటున్నానని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తరగతి గదులు బలంగా ఉంటేనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏటా లక్షమందికి పైగా విద్యార్థులు తెలంగాణలో బీటెక్ పూర్తి చేస్తున్నారు. కానీ వారిలో నాణ్యత ఎంతంటే.. ఎవరి దగ్గరా సమాధానం లేదన్నారు. విద్యార్థుల్లో స్కిల్స్ పెంచేందుకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు.యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రతీ పోలీస్ సిబ్బందికి ఇది అత్యంత ముఖ్యమైనదనిచ తమ ఎన్నికల మేనిఫెస్టోలోనే ఈ స్కూల్ ఏర్పాటును 2లో

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్



**నిజామాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నాయి. అయితే షకీల్ తల్లి 2లో



## మండు వేసవిలో మలయ మారుతం

### - ఒక్కసారిగా చల్లబడ్డ నగరం

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం చల్లబడింది. అనేక ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ నగరంలో ఉదయం నుంచే వాతావరణం చల్లబడింది. మధ్యాహ్నం చిరుజల్లు కురిసింది. మియాపూర్, గచ్చిబౌలి, మేడ్చల్, గాగిల్లాపూర్, ఎస్సార్ నగర్, పంజాగుట్ట, జుబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో వర్షానికి రోడ్లు 2లో



## తెలంగాణకు భూకంప హెచ్చరిక

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ 2లో

## మావోయిస్టుల శాంతి మంత్రం

### - మరోసారి చర్చల కోసం బహిరంగ లేఖ

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

బస్తర్ - మావోయిస్టు పార్టీ శాంతి చర్చల పై మరోసారి ప్రకటన విడుదల చేసింది. అధికార ప్రతినిధి ఉత్తర పశ్చిమ సబ్ జోనల్ రూపేష్ పేరుతో నేడు ఓ ప్రకటన విడుదల చేసింది. శాంతి చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, శాంతి చర్చల కోసం అనుకూల వాతావరణం ఏర్పరచాలని కోరింది. తమ వైపు నుంచి శాంతియుత వాతావరణాన్ని



## బీజేపీకి రేవంత్ సహకారం..

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందన్న ఆయన.. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ 2లో



# పోషణ ఆరోగ్య తనిఖీలు

## -పరిశుభ్రతపై అవగాహన.



**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11, నేటికేసరి**

పోషణ ఆరోగ్య తనిఖీలు పరిశుభ్రతపై మంగళవారం సూపర్వైజర్ అంజమ్మ అవగాహన కలిగించారు. చిన్నశంకరంపేట మండలం బాగిర్తి పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణులను బరువులు ,ఎత్తులు చూచి వారి భోజన స్థాయి గురించి గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన అటువంటి, పోషకాహారం ,ఆరోగ్య తనిఖీలు ,పరిశుభ్రతలపై సూపర్వైజర్ అంజమ్మ అవగాహన కల్పించారు. అతి తక్కువ బరువు ఉన్న పిల్లలను, బరువు ఎత్తి చూసి వారి పనులకు పెరుగుదలపై, అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ టీచర్స్ పద్మ, ఇంద్ర, ఆయా లు అంజమ్మ అంగన్వాడీ టీచర్స్ వరలక్ష్మి, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో 21 మ్యానువల్ రైయిన్ గేజ్ 36 ఆటోమేటిక్ వెథర్ స్టేషన్ తనిఖీ

## -మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి



**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11, నేటికేసరి**

ఆర్థిక గణాంక శాఖ సంచాలకులు ఆదేశాల మేరకు గణాంక శాఖ సూచనలు ప్రకారం మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి బి. రవి తోపాటు ముగ్గురు గణాంక అధికారులు చిన్న శంకరంపేట మండల కేంద్రంలో గురువారం తనిఖీ చేశారు.రాష్ట్ర సంచాలకులు అర్థ గణాంక శాఖ వారి సూచనల ప్రకారం మెదక్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి యం. బద్రినాథ్ శ%శీ%కరంపేట (రా) మండలం లోని మాన్యువల్ రెయిన్ గేజ్, ఆటోమేటిక్, వెదర్ స్టేషన్ ను తహసీల్దార్ యంఏ. మన్నన్ తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి మాట్లాడుతూ, జిల్లాలోని 21 మండలాలలో గల 21 మాన్యువల్ రెయిన్ గేజ్ మరియు 36 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ లను తనిఖీ చేయవలసిందిగా ఆదేశించగా మెదక్ జిల్లాలోని ముగ్గురు డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారులను ఆదేశించారు. దీంతో ముగ్గురు ఘనంగా అధికారులతో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో మెదక్ డివిజినల్ డిప్యూటీ గణాంక అధికారి బి. రవి, ఏఎస్ం ఏలియా పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మహా యజ్ఞం



**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 11 ,నేటికేసరి**

మండలం మడూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి మొదటి వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలో ఘనంగా వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవానికి గ్రామ పురోహితుడు విశ్వం పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం ,గణపతి పూజ, పుణ్యా వచనం, ఆంజనేయ స్వామికి ,సింధూరం, ధ్వజారోహణం, రుద్ర హెూమం, నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు పండితులు రాఘవేందర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

# జనసేన పార్టీ అధినేత ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పైన ఎమ్మెల్సీ కవిత చేసినవ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

## - :జగిత్యాల జనసేన పార్టీ ఇంచార్జి జనార్దన్

**నేటి కేసరి జగిత్యాల ఏప్రిల్ 10**




జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పైన బి.ఆర్.ఎస్ నాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బెక్కం జనార్దన్ తీవ్రంగా ఖండించారు. జనార్ధన్ మాట్లాడుతూ లిక్కర్ కేసులో ఆరు నెలలకు పైగా జైలు లో ఉండి, దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పరువును తీసిన కవిత మాట్లాడడం చాలా హాస్యపదం అని అన్నారు. పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు అని డిప్యూటీ సీఎం గా అనుకోకుండా అయ్యారని అన్న వ్యాఖ్యలకు జనార్దన్ స్పందిస్తూ పవన్ కళ్యాణ్ ప్రజా బలంతో ఉపముఖ్యమంత్రి అయ్యారని, ఎంపి గా పోటీ చేస్తే ప్రజలు ఓడిస్తే , ఓడిపోతే మేనేజ్మెంట్ కోటలో ఎం.ఎల్.సి అవ్వలేదు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని వారి మన్నలను పొంది దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడు లేని విదంగా పోటీ చేసిన ప్రతి చోట 100%స్ట్రైక్ రేట్ తో ప్రజలు గెలిపించారని అన్నారు పవన్ కళ్యాణ్ పైన చేసిన వ్యాఖ్యలను బే షరతుగా వెన్నకి తీసుకోవాలని జగిత్యాల నియోజకవర్గం జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

# అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

## -25 లక్షల విలువగల 28.6 తులాలు బంగారు ఆభరణాలు స్వాధీనం

## -వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై జిల్లా పోలీసుల ప్రత్యేక దృష్టి

## -పోలీసు శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణ కు జిల్లా ప్రజలు సహకరించాలి

## -అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి

## -జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్







**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 10:**

అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసి 25 లక్షల విలువగల 28.6 గ్రాముల బంగార్ ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.బక్క శెట్టి కొమరయ్య 53 సంవత్సరాలు తిలక్ నగర్ ,మంచిర్యాల టౌన్, స్వస్థలము రాజారం గ్రామం మల్యాల మండలం జగిత్యాల జిల్లా నివాసం ఉంటున్నాడు అంతర్ జిల్లా దొంగ .మొదటగా హైదరాబాద్ లోని కోటి లో గల కింగ్ లారీ ట్రాన్స్పోర్ట్ లో పనిచేసి అతని యజమాని జీతం ఇవ్వడం లేదని మొట్టమొదటగా లారీలోని పాటలు పాడె దెక్కును దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలుకు వెళ్లి వచ్చినాడు. మరల హైదరాబాద్ లో పలు దొంగతనాలు చేసి పోలీసువారికి దొరికి చంచల్ గుడా జైలుకు వెళ్లి వచ్చినాడు బయటకు వచ్చిన తర్వాత దొంగతనాన్ని తన వృత్తిగా ఎంచుకొని వివిధ ప్రాంతాల్లో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.2018-2021 వరకు వరంగల్ సెంటర్ జైల్లో ఉండి వచ్చినాడు ఇట్టి నేరస్థుడు ఇప్పటి వరకు 25 దొంగతనాల కు చేయడ%శీ% జరిగిందన్నారు . జగిత్యాల పట్టణం లో ని పలు ప్రాంతాల్లో దొంగతనాలు చేసి తేదీ 09-04-2025 రోజున జగిత్యాల పట్టణ పోలీస్ వారు కొత్త బస్టాండ్ లో చౌరస్తా ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా సమయం 06:00 గంటలకు అనుమానస్పద స్థితిలో తిరుగుతున్న నెరస్తున్ని పట్టుకుని విచారించగా అతని వద్ద బంగారు నగలు పట్టుబడగా పంచుల సమక్షం లో పూర్తి విచారణ చేసి అనంతరం అతడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు .జిల్లా లో నేరస్థుడు తేదీ:28-03-2025 రోజున అరవిందనగర్, జగిత్యాల వద్ద తేదీ:16-03-2024 రోజున హనుమాన్ వాడ జగిత్యాల వద్ద తేదీ:18-01-2025 రోజున పురాణిపేట జగిత్యాల వద్ద తేదీ:16-02-2025 రోజున గణేష్ నగర్ జగిత్యాల వద్ద తేదీ:23-02-2025 రోజున పద్మనగర్, జగిత్యాల వద్ద తేదీ:07-03-2025 రోజున గోవిం దుపల్లి, జగిత్యాల వద్ద తేదీ:18-03-2025 రోజున కృష్ణనగర్, జగిత్యాల లో ఇలా పలు దొంగతనలకు పాల్పడి బంగారు ఆభరణాలు నగదు ఎత్తుకెల్లినాడు. పైన తెలిపిన అన్ని కేసులలో రికవరీ అయిన మొత్తం బంగారం - 286.570 గ్రాములు (28.6 తులాలు) విలువ అందాద 25,00,000/- రూ?? ఎస్పీ తెలి పారు.ఎస్పీ మాట్లాడుత "వేసవి లో జరిగే దొంగతనాలు దృష్ట్యా పాలు సూచనలు చేశారు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి అన్నారు. వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి అదేవిధంగా ఆదమరచి నిద్రపోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని తెలిపాలి అన్నారు.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు సూచించారు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి అన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని ఎస్పి సూచించారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు అన్నారు..ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలని సూచించారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలి అన్నారు.అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని జద్చర్ల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దొంగను పట్టుకొన అతని వద్ద నుండి దొంగ సొత్తును రికవరీ చేయడానికి ప్రతిభ కనబరిచిన జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్సైలు కిరణ్, గీత సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ విశాల్, జీవన్, మల్లేష్, గంగాధర్, సంతోష్, రాజిరెడ్డిలను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ రివార్డ్ అందజేసి అభినందించారు.

# లక్ష్మీపూర్ అంగన్వాడి కేంద్రంలో హ్యాండ్ వాష్, 1000 డేస్ పి ప్రాముఖ్యత అవగాహన

**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 10**



ఐ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ జగిత్యాల పరిధిలోని పొలాస సెక్టర్ లక్ష్మీపూర్ గ్రామపంచాయతీలో పోషణ పక్వాడ ప్రోగ్రాం సందర్భంగా సూపర్వైజర్ హ్యాండ్ వాష్ గురించి 1000 డేస్ పి ప్రాముఖ్యత గురించి అనుబంధ పోష క ఆవులు పాల ప్రాముఖ్యత గురించి పనులకి అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీల ఎత్తు బరువు జబ్బచెట్టు కొలత గురించి వివరించారు.పిల్లల బరువు ఎత్తు జబ్బు చుట్టుకొలత గురించి కూడా తెలిపారు. నెలల వరకుతల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఏడవ నెల నుండి అనుబంధ పోషకాహారం మొదలు పెట్టాలని సంవత్సరం సంవత్సరం పూర్తి అయినా పిల్లలు పెద్దలతో సమానంగా భోజనం పెట్టాలని వివరించారు. గర్భిణీ స్త్రీ మొదలుకొని పిల్లలకి రెండు సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి పిల్లలలో మెదడు అభివృద్ధి చాలా వేగనిఉత్తంగా ఉంటుంది సరైన పోషక ఆహారం తప్పక ఇవ్వాలని ఇవ్వకుంటే లోకపోషణకు గురవుతారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం సమస్య కింద వస్తారని అలాగే వయసుకు తగ్గ బరువు లేకపోవడం తీవ్ర లోప పోషణ అని, వైస్ తగ్గ బరువు లేకపోవడం వయసుకు తగ్గ ఎత్త లేకపోవడం లోపం పోషణా అని అవగాహన కల్పించనైనది తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలకి బాలామృతం ప్లస్ అంగన్వాడీ కేంద్రంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య పరీక్షలు 15 రోజులకు ఒకసారి ఎత్తు బరువు చుట్టుకొలత తీయడ జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో ఆకలి పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు శ్యామ్ లో ఉన్న పిల్లలను మెడికల్ చెక్ అప్స్ పెంచడం ఎన్నాసికి రిఫర్ చేయడం పిల్లలకి మందులు ఇప్పించడం పోషణ ఆరోగ్య విద్య గురించి తెలపడం 15 రోజులకు ఒకసారి బరువులు తీయడం మళ్లీ అంగన్వాడీ కేంద్రంలో బరువులు తీయడం జరుగుతుందని తెలిపారు తదుపరి 6 నెలల నిండిన పిల్లలకి అన్న ప్రసన్న కార్యక్రమం అక్షరాభ్యాసం చేయడం జరుగుతుంది అన్నారు.తదుపరి పురుషులతో మహిళలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజశ్రీ మాజీ సర్పంచ్ జాన్సన్, సెక్రటరీ మెడికల్ ఆఫీసర్ సౌజన్య , హెల్త్ స్టాప్ యూత్ సభ్యులు ఐ కే పి మహిళలు ఎస్బిఐ సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ జయప్రద పద్మజ సునీత రాజమణి జలజ ఆయాలు పాల్గొన్నారు

# ధర్మపురి సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన

## :జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**నేటి కేసరి జగిత్యాల ఏప్రిల్ 10**





జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రం ని జగిత్యాల జిల్లా కలెక్టర్ గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేసి ఓ పి . సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు.అసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని ఆరా తీశారు.ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్ క్యాన్సర్ ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారు డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పైన భవనం రెండు కోట్ల తో నిర్మిస్తున్న పనులను 70% పూర్తయిందని ఇంకా 30% పనులను తుది దశకు రెండు నెలల్లో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు పనులను వేగవంతం పెంచాలని పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులు ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను తొలగించాలి ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్ ఎమ్మార్వో కృష్ణ చైతన్య. ఎంపీడీవో డి సి హెచ్ ఎస్ రామకృష్ణ హెల్త్ సూపర్ డెంట్ రవి కాంట్రాక్టు సైట్ ఇంజనీర్ శ్రీకాంత్ ఆస్పత్రి సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 27న వరంగల్ జరిగే బి ఆర్ ఎస్ పార్టీ బహిరంగ సభకు ఆర్థిక సహాయం

## అందజేసిన ముత్యంపేట ఆటో కార్మికులు

**నేటి కేసరి**




**జగిత్యాల ఏప్రిల్ 10**

ఈనెల 27న వరంగల్లో జరిగే బి.ఆర్ ఎస్ బహిర ంగ సభకు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ముత్యం పేట ఆటో కార్మికు లు జగిత్యాల జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు కు 5000 రూపాయలు బహిరంగ సభ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వరంగల్ లో లక్షలాది మందితో ఈనెల 27వ తేదీన భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో కోరుట్లఅసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేసి,పార్టీ నాయకులకు కార్యకర్తలకు జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఎమ్మెల్యే డా.సంజయ్ దిశా నిర్దేశం చేశారు.ఏప్రిల్ 27 వరంగల్ లో 25 ఏళ్ల గులాబీ పండుగకు ప్రతి ఒక్కరు వచ్చి సభను విజయవంతం చెయ్యాలని, తెలంగాణ ప్రజల కోసం పాటుపడేది బీఆర్ఎస్ పార్టీ అని, కేసీఆర్ వస్తేనే మళ్ళీ తెలంగాణ బాగుపడ్తుతుందని కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రతి ఒక్కరి సంక్షేమ పథకాలు అందుతాయని,కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, మళ్ళి తెలంగాణలో కేసీఆర్ పాలనే రావాలని కోరుకుందాం అన్నారు మెట్పల్లి,ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మల్లాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు సభ ఖర్చుల కోసం కొంత నగదును అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి ,కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

# గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన క్రాంతికి ఘన సన్మానం



**నేటి కేసరి మందమర్రి ఏప్రిల్ 10**

మందమరి పట్టణానికి చెందిన దుర్గం క్రాంతి గ్రూప్ 1 ఉద్యోగం సాధించగా, ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మందమర్రి పట్టణానికి చెందిన సుజాత రమేష్ దంపతుల కుమారుడు దుర్గం క్రాంతి, గ్రూప్ 1లో 552.5 ర్యాంకు సాధించినాడు. క్రాంతి ప్రాథమిక విద్య దశలో తల్లిదండ్రుల కష్టాలను గుర్తించుకొని జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని లక్ష్యం పెట్టుకుని పదో తరగతి 9.7 జి పి ఏ సాధించగా, తిరుపతిలో డిప్లమా మైనింగ్ పూర్తిచేసి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ మరియు 30 వేల టాబు బహుమతిగా స్వీకరించాడు. డిప్లమా అయిపోయిన అతి తక్కువ కాలంలో సింగరేణి లో ఓవర్ మాన్ ఉద్యోగం సాధించి మరోసారి అందరి మన్నలను పొందుతూ ఉద్యోగం చేస్తూ బీటెక్ డిగ్రీ పూర్తి చేసి ఎన్నో కష్టాలను భరిస్తూ నేటి రోజున గ్రూప్ వన్ సాధించినందుకు అందరికీ ఆదర్శపరుడయ్యాడు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు చదివించినందుకు తగిన బహుమతి అందజేశాడు కొడుకు అనేవాడు నీలాగా ఉంటే లోకంలో తల్లిదండ్రులు మనస్థాపం అనేది ఉండదని,. ఏది ఏమైనా కొడుకు అంటే నీ లాగా ఉండాలని అభిప్రాయం కలిగించావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సేవింగ్ సొసైటీ శనిగారపు కుమార్, దుర్గం స్వామి, కాదాస్ రవీందర్, కోల రాజేష్, దుర్గం రవి, గొర్ల శ్రీనివాస్, పూసల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావిధానాన్ని రాజకీయం చేయకండి!

ప్రపంచంలో ఎన్నో దేశాల్లో అక్షర జ్ఞానం అడుగులు పడకముందే మనం నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాం. మన ఆచార వ్యవహారాలన్నింటిలో శాస్త్ర విజ్ఞానం నిగూఢంగా నిక్షిప్తమై ఉంది. ఇంతటి గొప్ప వారసత్వాన్ని సొంతం చేసుకున్న భారతీయ విద్య విదేశీ దండయాత్రలతో తన ప్రాభవం కోల్పోయింది. ముఖ్యంగా దాదాపు రెండు శతాబ్దాల ఆంగ్లేయుల పాలనలో మన విద్యా వ్యవస్థ తీవ్రంగా విధ్వంసమైంది.స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తూ ఆంగ్లేయులు అందించిన విద్యావిధానాలనే కొనసాగిస్తూ వచ్చాం. భారతీయతకు పెద్దపీట వేసి మనదైన సొంత విద్యావిధానాన్ని రూపొందించుకోవడంలో విఫలమయ్యాం. 1948లో స్వేచ్ఛాయుత భారతదేశ అవసరాలను తీర్చే విద్యా వ్యవస్థను నిర్మించే నిమిత్తం రాధాకృష్ణన్ కమిషన్ ఏర్పాటైంది. బ్రిటిష్, మెకాలే విద్యా విధానాలను రూపుమాపి, భారతీయ విలువలతో కూడిన విద్యావిధానం ప్రవేశపెట్టేందుకు మంచి అవకాశం ఈ కమిషన్‌కు లభించింది. కానీ, నాటి సామాజిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాలు తదితర కారణాలతో అది సాధ్యపడలేదు. రాజ్యాంగ సభలో అధికార భాషపై చర్చ జరిగినప్పుడు హిందీని అధికారిక భాషగా ప్రకటించాలని చాలామంది సిఫార్సు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ 'హిందుస్థానీ' (హిందీ, ఉర్దూ కలిసి ఉండే భాష)ని సూచించారు. చివరకు మున్షీ%-%అయ్యంగార్ ఫార్ములా ప్రకారం దేశంలో అత్యధిక మంది మాట్లాడే హిందీని అధికారిక భాషగా నిర్ణయించారు. హిందీతో పాటు ఒక పదేళ్ల వరకు ఇంగ్లీష్‌ను కూడా అధికార భాషగా అమలు చేయాలని, పదేళ్ల తర్వాత కేవలం హిందీని అధికార భాషగా కొనసాగించాలని నిర్ణయించారు. పదేళ్ల అనంతరం 1958 ప్రాంతంలో హిందీయేతర రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడులో హిందీ వ్యతిరేక ఆందోళనలు జరిగాయి. అదే సమయంలో ఉత్తర భారతదేశంలో 'అంగ్రేజీ హఠావో' నినాదాలు మిన్నంటాయి. ఈ నేపథ్యంలో నాటి ప్రధాని నెహ్రూ 1961లో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో 'చీఫ్ మినిస్టర్స్ కాన్ఫరెన్స్' నిర్వహించారు. ఆ కాన్ఫరెన్సులోనే త్రిభాష సూత్రం ప్రతిపాదన వచ్చింది. దాని ప్రకారం పదేళ్ల వరకే అని ముందుగా అనుకున్నప్పటికీ, ఇప్పటికీ అధికార భాషగా ఇంగ్లీషును కొనసాగిస్తూ వచ్చారు. త్రిభాష సూత్రం ప్రకారం హిందీ, ఇంగ్లీషుతో పాటు మరొక భాష, అంటే ఆయా ప్రాంతం మాతృభాషను సబ్జెక్టులుగా ప్రవేశపెట్టారు. నాడు నెహ్రూ ప్రవేశపెట్టిన త్రిభాషా సూత్రాన్ని నేడు మోదీ ప్రభుత్వం మరింత మెరుగుపరిస్తే, దానిని తప్పుబట్టడం అర్థరహితం.

1964లో ఏర్పాటైన కోఠారీ కమిషన్ 1966లో నివేదికను సమర్పించింది. దీని ఆధారంగా స్వతంత్ర భారతంలో 1968లో తొలిసారి జాతీయ విద్యావిధానం రూపొందించారు. 1986లో నాటి జాతీయ విద్యావిధానంలో కొన్ని సవరణలు తీసుకొచ్చారు. మరిన్ని మార్పుల కోసం 1990లో రామ్మూర్తి కమిటీ ఏర్పాటైంది. 2005లో ఏర్పాటైన నాలెడ్జ్ సెంటర్ ఆఫ్ ఇండియా 2009లో తన నివేదికను సమర్పించింది. ఇవన్నీ ఆంగ్లేయుల ఆలోచన విధానంలో జరిగిన ప్రయత్నాలే. వీటిలో విద్యలో భారతీయ మూలాలను పాదుకొల్పాలన్న దృక్పథం కొరవడింది. ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం వలస పాలకుల వాసనలను వదిలించుకునే దిశగా అనేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో భారతీయ విజ్ఞానానికి పెద్దపీట వేస్తూనే, ప్రస్తుత ఏఐ జనరేషన్ అవసరాలనూ తీర్చేలా, కస్తూరి రంగన్ నేతృత్వంలో విస్తృత సంప్రదింపుల తర్వాత నూతన జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ-2020)ను ప్రవేశపెట్టింది. మోదీ ప్రభుత్వం ఏం చేసినా తప్పుబట్టడమే పనిగా పెట్టుకున్న కొందరు సూడో మేధావులు, కొన్ని పార్టీలు యథావిధిగా ఎన్ఈపీ-2020 పైనా విమర్శలు ఎక్కుపెట్టాయి. త్రిభాషా సూత్రం, విద్యను కేంద్రీకృతం చేయడం, మతం రంగు పులమడం అన్న మూడు 'లోపాలు' వారికి ప్రధానంగా కనిపించాయి. త్రిభాషా సూత్రాన్ని బూచిగా చూపి, హిందీయేతర రాష్ట్రాలపై కేంద్రం హిందీని, సంస్కృతాన్ని రుద్దుతుందంటూ తప్పుడు ఆరోపణలతో ప్రజల్లో భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారు. త్రిభాష సూత్రం ప్రస్తుత ఎన్ఈపీ-2020 తీసుకొచ్చినదేమీ కాదు, గతంలో ఉన్న విధానమే. ఇంకా చెప్పాలంటే పాత పద్ధతిని మరింత మెరుగుపర్చింది. పాత విధానంలో హిందీ, ఇంగ్లీష్ తప్పనిసరి చేసి మాతృభాష కోసం మరొక భాషను ఎంచుకునే అవకాశం ఇస్తే, ఇప్పుడు కనీసం రెండు భారతీయ భాషలను తప్పనిసరి చేస్తూ ఏవైనా మూడు భాషలనూ ఎంచుకునే అవకాశం విద్యార్థులకు కల్పిస్తుంది. ఉదాహరణకు హైదరాబాదులో చదువుకునే ఒక బెంగాలీ విద్యార్థి ఇంగ్లీషుతో పాటు తెలుగు, బెంగాలీ భాషలను ఎంచుకోవచ్చు, లేదా హిందీ, తెలుగు, బెంగాలీ భాషలను ఎంచుకోవచ్చు.

3-8 ఏళ్ల వరకు మాతృభాషలోనే విద్యా బోధన జరగాలని ఎన్ఈపీ-2020 ప్రతిపాదిస్తుంది. మాతృభాషలో బోధన జరిగితే విద్యార్థి పాఠ్యాంశాన్ని తొందరగా, సమగ్రంగా అకళింపు చేసుకోగలుగుతాడు. ఇతర భాషలో బోధన జరిగితే విషయాలను అర్థం చేసుకోవడం కన్నా, భాషను అర్థం చేసుకోవడమే పెద్ద సవాలుగా మారుతుంది. ముప్పు ఎదుర్కొంటున్న గిరిజన భాషల్లోనూ విద్యా బోధన జరగాలనేది మోదీ ప్రభుత్వం ఆకాంక్ష. తద్వారా ఆయా గిరిజన విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవడమే కాకుండా, గిరిజన భాషను పరిరక్షించవచ్చు అనేది అభిప్రాయం. ఇప్పటివరకు ఇంగ్లీష్‌లోనే అందుబాటులో ఉన్న మెడిసిన్, ఇంజనీరింగ్ వంటి సబ్జెక్టులను సైతం భారతీయ భాషల్లోనూ తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వాస్తవం ఇలా ఉంటే నూతన విద్యా విధానం ద్వారా మోదీ ప్రభుత్వం హిందీని బలవంతాన రుద్దుతున్నారనడం శుద్ధ అబద్ధం. సంస్కృతం దైవభాషగా ప్రసిద్ధి. పురాణేతిహాసాలన్నీ సంస్కృతంలోనే రచించారు. భారతీయ సంస్కృతి అందించిన గొప్ప వారసత్వమైన ఈ భాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే ఎన్ఈపీ-2020లో విద్యార్థులు సంస్కృతాన్ని కూడా ఒక భాషగా ఎంచుకునే అవకాశం కల్పించారు. కానీ తప్పనిసరి చేయలేదు. ప్రపంచమే కుగ్రామంగా మారిన ఈ ఇంటర్నెట్ యుగంలో టీచర్ సాయం లేకుండానే ఒక భాష నేర్చుకునేందుకు కావాల్సిన వనరులు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో తొలిసారి 8వ తరగతి ఆ పై స్థాయి విద్యార్థులు ఇంగ్లీషేతర విదేశీ భాషలు-జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, కొరియా లాంటి భాషలను సబ్జెక్టులుగా ఎంచుకునే అవకాశం ఎన్ఈపీ-2020 కల్పించింది. విద్యార్థులు ఈ విదేశీ భాషలను సబ్జెక్టుగా ఎంచుకునేందుకు ఎంత స్వేచ్ఛ ఉంటుందో, సంస్కృతంను ఎంచుకునేందుకూ అంతే స్వేచ్ఛ ఉంటుంది. అంతేకాని, సంస్కృతంను బలవంతాన రుద్దుతున్నారన్న వాదనకు తావులేదు.విద్యను కేంద్రం గుప్పిట పెట్టుకుని, పాఠ్యాంశాలను రాష్ట్రాలపై బలవంతాన రుద్దుతుందనేది సోకాల్డ్ మేధావుల మరో ఆరోపణ. ఇది పూర్తిగా అవాస్తవం. ఎన్ఈపీ-2020 స్థానికతకు, స్థానిక భాషలకు అధిక ప్రాధాన్యమిస్తున్నది. స్థానిక జీవన విధానం, చరిత్ర, ఆర్థిక పరిస్థితులు, అవసరాల మేరకు రాష్ట్రాలు సొంతంగా పాఠ్యాంశాలను రూపొందించుకోవచ్చు. ఇందులో కేంద్రం ఎలాంటి ఒత్తిడి చేసే అవకాశం లేదు. అంతేకాదు, ఈ ఎన్ఈపీ-2020నే అటానమస్ హోదా పొందడాన్ని సులభతరం చేసింది. స్వయం ప్రతిపత్తి పొందిన కాలేజీలు, విద్యా సంస్థలు స్థానిక అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను రూపొందించుకునే వెసులుబాటు కల్పించింది.

భారతదేశంలో 61.6శాతం పాఠశాలలు త్రిభాషా విధానాన్ని అమలుచేస్తున్నాయి. 74.7శాతం మంది విద్యార్థులు దీని ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇదే తమిళనాడులో 3శాతం పాఠశాలలు, కేవలం 10.8శాతం మంది విద్యార్థులు మాత్రమే దీన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. అంటే.. తమిళనాడులో కేవలం పార్టీల రాజకీయం కారణంగా 90శాతం మంది విద్యార్థులు ఇతర భాషలను నేర్చుకోలేకపోతున్నారు. దీనివల్ల ఆయా పార్టీలు సాధించేదేమీ లేకపోయినా.. విద్యార్థులకు మాత్రం నష్టం వాటిల్లుతోంది. ఇటీవల విడుదలైన (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) నివేదిక ప్రకారం.. 2005లో ఈ నివేదిక ఇవ్వడం మొదలైనప్పటి నుంచి ఉన్న పరిస్థితులతో పోలిస్తే.. 2024 నాటికి అమలు కారణంగా) ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో నేర్చుకునే తత్వం మెరుగుపడిందని వెల్లడైంది. విద్యకు మతం రంగు అనేది మరొక ఆరోపణ. దేశ స్వాతంత్ర్యానంతరం విద్యారంగంలో విదేశీ భావజాలం గల వ్యక్తులే కీలక స్థానాలను చేజిక్కించుకున్నారు. వీరు పక్షపాత వైఖరితో చరిత్ర పాఠ్యాంశాలను రూపొందించారు. ఇప్పటివరకు మన దేశంపై దండెత్తిన దురాక్రమణ దారులను కీర్తిస్తూ చరిత్ర పుస్తకాల్లో స్థానం కల్పించారు, కానీ వారిని ఎదురించిన వీరులకు, అంతకుముందున్న సుసంపన్న వారసత్వ చరిత్రకు చోటు కల్పించలేదు. పాశ్చాత్యుల చరిత్రనే భారత చరిత్రగా నమ్మబలికారు. నా వ్యక్తిగత అనుభవమే తీసుకుంటే మా పిల్లల చరిత్ర పుస్తకాల్లో ఫ్రెంచ్ విప్లవం, రోమన్ సామ్రాజ్యం, జర్మనీ ఏకీకరణ వంటి సంఘటనలపై పాఠ్యాంశాలున్నాయే కానీ, నిజాం నుంచి విమోచనం పొంది భారతదేశంలో విలీనమైన నా తెలంగాణ గడ్డ చరిత్ర గురించి ఒక్క పాఠ్యాంశమూ లేదు. ఇలాంటి పక్షపాత వైఖరిని రూపుమాపి అసలైన భారతీయ చరిత్రకు పెద్దపీట వేయాలన్న ప్రయత్నంలో కొన్ని కొత్త చరిత్ర పాఠాలను ప్రవేశపెడితే ఈ సోకాల్డ్ మేధావులు తప్పులు వెతుకుతున్నారు.

-ఎడిటర్

## వరిధాన్యం కొనుగోలు కొరకు
# పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

**సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్**

**నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన,వినియోగించిన చట్ట రీత్యా చర్యలు -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నేటి కేసరి మంచిర్యాల ఏప్రిల్ 10**

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్‌మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 321 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల ద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్నికొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఎ రకం ధాన్యానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈసారి 3 లక్షల 41 వేల 795 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, స్థానిక అవసరాలు, విత్తనాలు, రైస్ మిల్లర్ల కొనుగోలు పోను పౌర సరఫరాల సంస్థ ద్వారా 3 లక్షల 31 వేల 395 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోమహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఐ.కె.పి. సంఘాల ద్వారా 194,మెప్మా ద్వారా 6 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 121 కొనుగోలు కేంద్రాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలులో 82 లక్షల 98 వేల 375 గోనె సంచులుఅవసరం కాగా ప్రస్తుతం అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని, మిగిలినవి త్వరలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలో ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు, హస్క్ రిమూవర్లు ఇతర పరికరాలు అందుబాటులో ఉ ంటాయని, రైతులు నిబంధల మేరకు తప్ప, తాలు, మట్టిగడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని తెలిపారు. కొనుగోలు చేసి రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి 48 గంటలలోగా సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలాలలో మండల ప్రత్యేక అధికారులు, తహశిల్దార్లు,జిల్లా స్థాయిలో అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు కలిగిన అర్హులైన లబ్దిదారులకు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 19 వేల 106 రేషన్ కార్డులు ఉన్నాయని, 4 వేల 143 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ కొరకు కేటాయించగా ఇప్పటి వరకు 82.05 శాతంతో 3 వేల 400 మెట్రిక్ టన్నుల ధాన్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సన్నబియ్యంను విక్రయించడం, కొనుగోలు చేయడం చేయరాదని, రేషన్కార్డులు వారికి వచ్చిన సన్నబియ్యంను విక్రయించినట్లయితే సంబంధిత రేషన్కార్డు రద్దు చేయడమే కాకుండా తెలంగాణ ప్రజాపంపిణీ వ్యవస్థ (నియంత్రణ) ఉత్తర్వుల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు తమ పరిధిలోని అర్హులైన రేషన్కార్డులకు సన్నబియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాలపై సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన, వినియోగించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నకిలీ విత్తనాల రవాణాను నియంత్రించేందుకు సరిహద్దులలోని చెకోపోస్టుల వద్ద విస్తృత తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల మున్సిపాలిటీలో వాటర్ సప్లయి విభాగంలో అక్రమ ఉద్యోగుల నియామకం

**జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన జగిత్యాల మాజీ మున్సిపల్ 35 వార్డ్ కౌన్సిలర్**

**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 10:**

జగిత్యాల మున్సిపాలిటీలో వాటర్ సప్లై విభాగంలో అక్రమ ఉద్యోగుల నియామకంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ కు జగిత్యాల్ మున్సిపల్ మాజీ 35 వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ ఫిర్యాదు చేశారు.ఇంజనీరింగ్ సెక్షన్ లో వాటర్ సప్లయ్ విభాగంలో హై లెవల్, లో లెవల్ క్రింద "26" మంది, "25 "మంది నియామకం కింద 6/3/2024 రోజున ఎజెండాలో పొందు పర్చి సాదారణ సమావేశంలో తీర్మాణం తీసుకోవటం జరిగిందని జయశ్రీ అన్నారు.మార్చి నాటికి వాటర్ సప్లయిలో హై లెవర్ లో "24" మంది, లో లెవల్లో "23" మంది మాత్రమే పని చేస్తున్నారు అంటే మనకు ఉండాల్సిన సిబ్బంది "51" మంది కాని ఉన్నది మాత్రం "47" మంది ఇంకా "4" గురు సిబ్బంది అవసరం ఉందని కౌన్సిల్ దృష్టికి తీసుకురాకుండా అదికారులు, గోప్యంగా ఉంచారని విమర్శించారు. ఆగష్టు 24 లో సోహైల్" అనే ఉద్యోగి పని మానివేసాడో, అధికారులు తొలగించారో తెలియదు కాని తిరిగి సెప్టెంబర్ 24 లో కె . అభినవ్ నిబందనలకు విరుద్ధంగా కౌన్సిల్ అనుమతి లేకుండా కలెక్టర్ అనుమతి లేకుండా మెప్మా ద్వారా తీసుకోవాల్సింది, మెప్మా ద్వారా చేపట్టాల్సిన పద్దతిలో కాకుండా వాళ్ళ ఇష్టమైన పద్దతిలో నియామకం చేసుకున్నారని అన్నారు. సెప్టెంబర్ 24 మాసంకు జీతాన్ని కూడ చెల్లించడం జరిగిందని తెలిపారు. గతంలో పని చేసినా కొత్తూరి గంగారాం అనే ఉద్యోగి ఎలక్షన్స్ ఎమ్మెల్యే సమయంలో అదికార పార్టీ కండువా వేసుకొని ప్రచారంలో, సభలో పాల్గొన్నారని అప్పుడు కాంగ్రెస్ పార్టీ కాంప్లెంట్ కమీషనర్ ఇవ్వడం తో అతన్ని విధులను తొలగించారని అన్నారు. తిరిగి, నిబందనలకు విరుద్ధంగా మార్చి 2025 మాసంలో కలెక్టర్ అప్రూవల్ లేకుండా టి ఎల్ ఎఫ్ వారికి విషయం తెలియాచేయకుండా మెప్మా ద్వారా పేపర్ ప్రకటన చేసి చేయాల్సిన ఉద్యోగ నియామకాలను వారే స్వంతంగా అధికారులు ప్రతి ఒక్కరి దగ్గర దాదాపు 2 లక్షల రూ,, తీసుకొని నలుగురిని నియామకం చేసినట్లు హనుమల్ల జయశ్రీ తెలిపారు ఈ మిగతా నలుగురిని కూడ మార్చి నెలలోనే నియామకం చేసి మార్చి నెల జీతాన్ని చెల్లించడం జరిగింది అన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలోని అక్రమాలపై విచారణ జరిపించాలని అనుమండ్ల జయ శ్రీ జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కోరారు.



# వంద కోట్ల వ్యాపారానికెదగాలి


**జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**




**నేటి కేసరి జగిత్యాల ఏప్రిల్ 10:**

జగిత్యాల గాయత్రి కో- అపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఈ ఏడాది వందకోట్ల వ్యాపార టర్నోవర్ కు చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆకాంక్షించారు. గురువారం నాడు గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని వినియోగదారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా ప్రస్థానాన్ని ప్రారంభించిన గాయత్రి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంకు రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరించి, కర్ణాటక మహారాష్ట్ర లకు విస్తరించ తలపెట్టడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల కేంద్రంగా గాయత్రి కో-అపరేటివ్ అర్బన్ బ్యాంక్ అభివృద్ధి వెనుక బ్యాంకు సీ.ఇ.వో, సిబ్బంది కృషి, పట్టుదల వున్నాయన్నారు. భవిష్యత్తులో గాయత్రి బ్యాంకు మరింత అభివృద్ధిని సాధించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లీడ్ బ్యాంకు మేనేజర్ రాంకుమార్ మాట్లాడుతూ ఖాతాదారుల సమస్యల పరిష్కారంలో గాయత్రి బ్యాంక్ అగ్రస్థానంలో ఉందన్నారు. నిరార్థక ఆస్తుల నిర్వహణలో గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పనితీరు అద్భుతం అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి కోపరేటివ్ అభివృద్ధి ప్రస్థానాన్ని వివరించారు. కార్యక్రమంలో గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ జి.ఎం(అడ్మిన్) శ్రీలత, జిల్లా సహకర శాఖాధికారి కార్యాలయం సూపరింటెండెంట్ బి.సుజాత, సహకార శాఖ సిబ్బంది, గాయత్రి బ్యాంకు ఖాతాదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# డయల్ యువర్ డి ఎం ఉప్పల్ డిపో మేనేజర్ !



**ఘట్ కేసర్, ఏప్రిల్ 10 , నేటి కేసరి :**

ఆర్టీసీ ఉప్పల్ డిపో పరిధిలో నడిచే బస్సులకు సంబంధించిన ప్రయాణికుల సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకుగాను శుక్రవారం 11-04-2025 రోజున డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ ఉప్పల్ డిపో మేనేజర్ హెచ్. శ్రీనివాస్ తెలిపారు. ఆర్టీసీ ఉప్పల్ డిపో నుండి జంట నగరాలలోని పలు రూట్లో నడిచే బస్సులతో పాటు ఉప్పల్, ఘట్ కేసర్, బీబీనగర్ మండలాలకు సంబంధించిన ప్రయాణికులు నేరుగా డిపో మేనేజర్ తో 9959226140 మాట్లాడేందుకు వీలుగా డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని శుక్రవారం 11-04-2025 ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తున్నందున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. వివరాలకు 9959226140 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.ఫోటో రైట్ అప్ :- డయల్ యువర్ డిఎం కార్యక్రమం శుక్రవారం రోజున ప్రయాణికులతో 9959226140 తొ నేరుగా డిపో మేనేజర్ హెచ్. శ్రీనివాస్ సమస్యల పైన మాట్లాడుతారు.

## నర్సింగాపూర్ శివారులో
# పేకాట స్థావరంపై సీసీస్ పోలీసుల దాడులు



**నేటి కేసరి జగిత్యాల క్రైమ్ ఏప్రిల్ 10**

:జగిత్యాల జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 5గురుని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.10180 రూపాయలు, 5 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని జగిత్యాల రూరల్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# బ్రిటిషోల్లు వేసిన బీజమే కాంగ్రెస్..

**-బ్రిటిషోల్లను తరిమినట్టు ప్రజలే కాంగ్రెస్ ను తరుముతరు**

**-బిజెపి జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి**

**నేటి కేసరి జగిత్యాల ఏప్రిల్ 10**

బ్రిటిష్ వాళ్ళు వేసిన బీజమే కాంగ్రెస్ బ్రిటిష్వలను తరిమినట్టు కాంగ్రెస్ ను ప్రజలే తరుముతారని జగిత్యాల జిల్లా బిజెపి అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం అన్నారు. భారతీయ జనతా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నం అంజయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో క్రియాశీల సభ్యులను ఉద్దేశించి మర్రిపల్లి సత్యం మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ పెరిగిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుజరాత్ లో జరిగిన సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కాంగ్రెస్ ను తరిమికొట్టి ఒక ఎమ్మెల్సీని ఒక ఎంపీ ని గెలిపించిన విషయం రేవంత్ రెడ్డి మర్చిపోయి పగటి కలలు కంటున్నారని అన్నారు. కాంగ్రెస్ మొట్ట మొదటి అధ్యక్షుడు ఎవరో అనేది రేవంత్ రెడ్డికి తెలియక పోవడం దారుణం అన్నారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బిజెపిని గద్ద దించడానికి రెండో స్వాతంత్ర పోరాటం చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాని మోదీ భారత సంపదను తన మిత్రులకు దారా పోస్తున్నారని ఏదో ఒక రోజు దేశాన్ని అమ్మేస్తారని చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని సూచించారు. అంబానీలు ఆదానీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం కాదా అని ప్రశ్నించారు . 2014 కంటే ముందు అంబానీలు ఆదానీలు ఈ దేశంలో లేరా అని అన్నారు. స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశాన్ని మూడు ముక్కలు చేసిందని మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని ముక్కలు చేస్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీని దేశం నుండి తరిమికొట్టాలని మర్రిపల్లి సత్యం పిలుపునిచ్చారు. ఈనెల 14న జరగనున్న అంబేద్కర్ జయంతిని వాడవాడల నిర్వహించి భారత రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని వాడవాడల వినిపించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ అంబెడ్కర్ కు చేసిన అన్యాయం గురించి వాడవాడలా ప్రచారం చేసి రాజ్యాంగాన్ని రక్షించడం కోసం కంకణ బద్దులై కదరాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గంగుల కొమురెల్లి, షేర్ అంజన్న, వరద రాము,కడారి జనార్ధన్,జక్కుల హరీష్,నెల్లి చందు,తడగొండ శ్రీనివాస్, తోడేటి గట్టయ్య, పెద్ది బీరయ్య కోట మల్లేశం తదితరులు పాల్గొన్నారు..




## హుస్నాబాద్ పట్టణంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ పాదయాత్ర

**-రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలి**

**-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి**



**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ ఏప్రిల్ 10**

రాజ్యాంగం అనేది ప్రతి ఒక్కరికి వారి వారి పరిస్థితులను బట్టి సమాన హక్కులను కల్పించేలా దేశాన్ని రక్షించేదిగా రూపొందించిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. ఏఐసీసీ పిలుపుమేరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో గురువారం హుస్నాబాద్ పట్టణంలో ని 3,4వ వార్డులలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ అవగాహన కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్ర నిర్వహించినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. దేశ స్వాతంత్రంలో పాల్గొన్న మహనీయుల త్యాగం ప్రజలకు, నేటి తరం యువతకు తెలిపేందుకు పాదయాత్ర ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయ వంతంగా అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయిని రజిత, మాజీ కౌన్సిలర్ లు భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ బిక్యా నాయక్, జేఏసీ నాయకులు మేకల వీరన్న యాదవ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు పిల్లి తిరుపతి, వలవోజు రవీంద్ర చారి, గుర్రాల లింగారెడ్డి, సంజీవరెడ్డి, ఎండి. హసన్, బూరుగు కృష్ణస్వామి, బోయిని కమల, బోనగిరి రజిత, పెరుమాండ్ల నర్సాగౌడ్, మైదం శెట్టి వీరన్న, పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్ తోపాటు ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని పలు సమస్యలు పరిష్కరించండి

**-జిల్లా సబ్ కలెక్టర్కు వినతి పత్రం.... సిపిఐ పార్టీ**



**నేటి కేసరి మంచిర్యాల ఏప్రిల్ 10**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని పలు సమస్యలు పరిష్కరించమంటూ సిపిఐ పార్టీ బెల్లంపల్లి పట్టణ కమిటీ సభ్యులు జిల్లా సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బెల్లంపల పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ.... గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సింగరేణి పాత క్వార్టర్సులలో నివసిస్తున్న వారి నుండి డబ్బులు కట్టించుకుని కొంతమందికి జీవో నెంబర్ 76 ప్రకారం అందులో కొంతమందికి పట్టాలు ఇచ్చినారు. డబ్బులు చెల్లించిన ఇంకా కొంతమందికి పట్టాలు రాలేదు. ఇంకా చాలామంది పాత సింగరేణి క్వార్టర్స్లో నివసిస్తున్నారు వారికి కూడా నామమాత్రపు రుసుము తీసుకొని అందరికీ జీవో నెంబర్ 58, 59 ప్రకారంగా అందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా అర్హులందరికీ రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి, ప్రభుత్వము రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా అందరికీ రేషన్ కార్డు అందిస్తే వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తే వారి కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది, వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయనీ పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణంలో పారిశుద్ధ్యము లోపించినది, అన్ని బస్తీలలో చెత్త రోడ్లపై పేరుకుపోతున్నది పై సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకొని పారిశుద్ధ్య పట్టణంగా తీర్చిదిద్దగలరని తెలిపారు. ముఖ్యముగా బెల్లంపల్లి పట్టణానికి డంపు యార్డు అనేది సమస్య అతి పెద్దగా తయారైనది, ప్రజలు ఇబ్బంది పడకుండా ఆమోదయోగ్యమైన స్థలాన్ని గుర్తించి డంపు యార్డు ఏర్పాటు చేయ గలరని, పట్టణంలోని అన్ని బస్తీలలో నీటి ఎద్దడి ఉన్నది మిషన్ భగీరథ ద్వారా నీటిని రెండు వారాలకోసారి వారానికోసారి నీటి సరఫరా చేస్తున్నారు, దీనివల్ల ప్రజలు నీటి గురించి అవస్థలు పడుతున్నారు. నీటిని రెండు రోజులకు ఒకసారి సరఫరా చేయగలరని దీనివల్ల కొంతనైనా అవస్థలు తగ్గించిన వాళ్ళు అవుతారు. బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి అట్టి ప్రభుత్వ భూములను అధికారులు శ్రద్ధ చూపి కబ్జాకు గురికాకుండా కాపాడగలరని ఈ ప్రజల సమస్యలు తొందరగా పరిష్కరించగలరని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బొంతల లక్ష్మీనారాయణ బెల్లంపల్లి మండల కార్యదర్శి, మేకల రాజేశం రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, గుండా చంద్రమాణిక్యం బి కే ఎం యు జిల్లా కార్యదర్శి, కొంకుల రాజేష్ పట్టణ సహాయ కార్యదర్శి, బొంకూరు రామచందర్ పట్టణ కార్యవర్గ సభ్య లు, రత్నం రాజ్యం పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులను సన్మానించిన కొడిమ్యాల సీనియర్ బిజెపి నాయకులు



**నేటి కేసరి జగిత్యాల( వీర్ల కిషన్ రావు ) ఏప్రిల్ 10**

జగిత్యాల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీరాములు వఖిల్ ఎన్నిక ఆయన సందర్భంగా నేడు జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం బిజెపి సీనియర్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకుడు అక్కపల్లి రవీందర్ మాట్లాడుతూ రామన్న వకీల్ అంటేనే ప్రతి సామాన్య బాధితులకు అండ ఏ సమస్య వచ్చినా ఆదుకునే మనస్తత్వం కలిగిన రామన్న అందరికీ అండ అర్ధరాత్రి కూడా తలుపు కొట్టిన బాధితులకు సహాయం సహకారాలు అందించే మంచి మనసున్న రామన్నను బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికను ఆశిస్తూ వారు ఇంకా మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆశిస్తూ ప్రజలకు సేవ చేయాలనీ కోరుతూ సన్మానించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మెరుగు కిషన్ గౌడ్ చెన్న దేవేందర్ బూస గంగాధర్ దురిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహణ

**-ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన**



**నేటి కేసరి మంచిర్యాల ఏప్రిల్ 10**

మంచిర్యాల జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఇన్చార్జ్ జిల్లా సంక్షేమశాఖఅధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిఅధికారి పోటు రవీందర్రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావులతో కలిసి సి.డి.పి.ఓ.లు, సమన్వయకర్తలు, సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 8వ తేదీనుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులుసమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు. మహిళ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాలవయసు వచ్చే వరకు గడిచే బిడ్డ ఎదుగుదులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోషణ్ ట్రాకర్ యాప్ వినియోగం,పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లలలో ఊబకాయాన్ని అరికట్టేందుకు ఆరోగ్యకరమైన జీవశైలిని రూపొందించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గర్భిణులు ప్రతినెలా బరువు పరిశీలించుకోవాలని,సమయానుసారంగా అవసరమైన పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. పిల్లలలో మానసిక, శారీరక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పిల్లల బరువు, ఎత్తు, చుట్టుకొలతలు పరిశీలించి ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పౌష్టిక ఆహారం, మందులు అందించి సాధారణ స్థితికి తీసుకురావాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు సంబంధిత కేంద్రం అంగన్వాడీ టీచర్ గుర్తింపు కార్డు అందించాలని తెలిపారు. ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అంగన్వాడీల ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. లు విజయలక్ష్మి, రేష్మ, మనోరమ, జిల్లా సమన్వయకర్త రజిత, ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు

**-అమృత్ 2.0 నిర్మాణ పనుల పరిశీలన**

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**నేటి కేసరి మంచిర్యాల ఏప్రిల్ 10**

మంచిర్యాల జిల్లాలో వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చున్నంబట్టివాడ, నస్పూర్ ని 23వ వార్డు, శ్రీరాంపూర్, ఆర్కె-6, శ్రీరాంపూర్ బస్టాండ్, సీతారాంపల్లి ప్రాంతాలలో కొనసాగుతున్న అమృత్ 2.0 నిర్మాణపనులను మంచిర్యాల నగర పాలక సంస్థ కమీషనర్ శివాజీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా కార్యచరణ ప్రకారంగా ముందస్తుజాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధజలం అందించడంజరుగుతుందని, మిషన్ భగీరథ పథకం అందుబాటులో లేని ప్రాంతాలలో నీటి ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మోటార్లు, నీటి ట్యాంకుల మరమ్మత్తులు, పైప్ లైన్ల లీకేజీ సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి తక్షణమే పరిష్కరించి నీటి సరఫరాను పునఃరుద్ధరించాలని తెలిపారు. అమృత్ 2.0లో భాగంగా నీటి ట్యాంక్లు, మోటార్లు, పైపైన్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంజూరైన సి.సి. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల మహాప్రస్థానంను సందర్శించి సౌకర్యాలు,కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను తక్షణమే పూర్తి చేసి, మహాప్రస్థానానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నీరు, విద్యుత్, ఇతర ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ

## జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ ఏప్రిల్ 10**

వేసవికాలంలో బాటసారుల, ప్రయాణదారుల దాహార్తిని తీర్చేందుకు జలదానం అనే కార్యక్రమాన్ని జన వికాస ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని కేబీ కాలనీలో గడిపే స్వామి జ్ఞాపకార్థం వారి కూతురు కొండ్ర రమాదేవి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు బాలవికాస కోఆర్డినేటర్లు జ్యోతి, నిర్మల, శ్రీమతి తెలిపారు. జన వికాస ఆధ్వర్యంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ బాల థెరీసా జింగ్ రాస్ ఆధ్వర్యంలో జలదానం అనే కార్యక్రమాన్ని వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు జన వికాస సంస్థకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేబీ కాలనీ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం. ధనలక్ష్మి, బాలవికాస సభ్యులు జి.కనకవ్వ, జి. స్వప్న, కే. సుజాత,బి.లావణ్య, భాగ్య, కాలనీవాసులు కొండ్ర రమాదేవి, సుజాత, లక్ష్మి, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు

**-గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ**



**నేటి కేసరి మంచిర్యాల ఏప్రిల్ 10**

గీత కార్మికుల సంక్షేమం దిశగా ప్రభుత్వం రక్షణ చర్యలు చేపడుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారంజిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వెనుకబడినతరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం నాయక్ తో కలిసి కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ పూర్తి చేసుకొని అర్హత సాధించిననైపుణ్యత గల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా కాటమయ్య రక్ష కిట్లపై శిక్షణ అందించి అర్హత సాధించిన వారికి రక్షణ కిట్లను అందించడం జరిగిందని తెలిపారు. కాటమయ్య రక్షణ కిట్ల వినియోగంతో80శాతం ప్రమాదాలను నివారించవచ్చని, గీత కార్మికులు రక్షణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిబ్బంది, గీత కార్మికులు పాల్గొన్నారు.

# ఉప్పు నీటిలో కరిగే ప్లాస్టిక్..

## అభివృద్ధి చేసిన జపాన్ శాస్త్రవేత్తలు



టోక్యో: జపాన్ శాస్త్రవేత్తలు కొత్త రకం ప్లాస్టిక్‌ను అభివృద్ధి చేశారు. దీనిని ఉపయోగించుకునే సమయంలో అది దృఢంగానే ఉంటుంది. కానీ అవసరం తీరిపోయిన తర్వాత దానిని ఉప్పు నీటిలో వేస్తే, వేగంగా కరిగిపోతుంది. హానికరం కానటువంటి మిశ్రమాలుగా విడిపోతుంది. దీని ప్రభావం పర్యావరణంపై తక్కువగా ఉంటుంది. ఆర్ఐకేఈఎన్ సెంటర్ ఫర్ ఎమర్జెంట్ మాటర్ సైన్స్‌లోని రీసెర్చర్ టకుజో అయిడా నేతృత్వంలోని బృందం ఈ ప్లాస్టిక్‌ను అభివృద్ధి చేసింది. భూమిలో కాని, నీటిలో కాని కరగని ప్లాస్టిక్స్‌తో ఏర్పడుతున్న సమస్యను పరిష్కరించడం కోసం ఈ బృందం సుప్రా మాలిక్యులర్ ప్లాస్టిక్స్‌తో ప్రయోగాలు చేసింది. క్రాస్-లింక్డ్ సాల్ట్ బ్రిడ్జెస్‌గా ఏర్పడే రెండు అయానిక్ మోనోమర్స్‌ను కలిపింది. రెండు మోనోమర్లను మిశ్రమం చేయడం ద్వారా ఈ కొత్త ప్లాస్టిక్స్‌ను అభివృద్ధి చేశారు.

# కంచ గచ్చిబౌలికి కేంద్ర సాధికార కమిటీ రాక




**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికార కమిటీ (సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- పర్యావరణ మందింపు కమిటీ) గురువారం కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించనుంది. ఈ మేరకు కమిటీ బుధవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకుంది. కమిటీ రెండు రోజుల పాటు నగరంలో పర్యటించనుంది. పర్యావరణ, అటవీ శాఖల సాధికార కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్.. సాధికార కమిటీకీ చైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, సీపీ గోయల్, సునిల్ లిమయి, జేఆర్ భట్ సభ్యులుగా ఉన్నారు. తాజ్‌కృష్ణా హోటల్‌లో బసచేసిన ఈ కమిటీ గురువారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుంటుంది. అనంతరం కంచ గచ్చిబౌలి భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేయనుంది. రెండో రోజు పర్యావరణ చట్టాల ఉల్లంఘనపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంస్థలు, ఎన్జీవోలు, విద్యార్థులతో చర్చించనుంది. అటవీ శాఖ అధికారుల నుంచి అనుమతి లేకుండా అభివృద్ధి కార్యకలాపాల పేరుతో కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందంటూ వచ్చిన ఫిర్యాదులపై మార్చి 31వ తేదీన సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన కేంద్ర సాధికార కమిటీ నివేదిక అత్యంత కీలకం కానుంది. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించారు. కమిటీ పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్లలో సంచార జాతులకు ప్రాధాన్యం!



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో బీసీ కులాల్లో నిరుపేదలకు ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ బీసీ కమిషన్ తీర్మానించింది. గతనెలలో బీసీ కమిషన్ బృందం వేములవాడ, జగిత్యాల, సిరిసిల్ల, ఆమన్‌గల్, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సంచార జాతుల పరిస్థితులను అధ్యయనం చేసి, వారు ఎంతో దయనీయ పరిస్థితిలో ఉన్నట్లు గుర్తించిందని కమిషన్ చైర్మన్ నిరంజన్ బుధవారం జరిగిన కమిషన్ సమావేశంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో సంచార జాతులకు చెందిన వారికి ఇళ్ళు, ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకే వారికి ఇళ్ల కేటాయింపు, ఆర్థిక సాయం అందించే పథకాల్లో ప్రాధాన్యం కల్పించాలని తీర్మానం చేశామని చెప్పారు.

# రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విధానాలను సమాజానికి తెలిపే అందుకే బాపు జై భీమ్ జై

## : మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 10:**

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే రాహుల్ గాంధీ రాజ్యాంగ రక్షణగా దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన గాంధీ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విధానాలను సమాజానికి తెలిపేందుకు బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో గురువారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూకాంగ్రె స్ పార్టీ రాజ్యాంగ నిబంధనల నైతిక విలువలు కాపడమే కోసం ముందుకు రావాలి అన్నారురాజ్యాంగ నైతిక విలువల గురించి నేను మాట్లాడితే ఎమ్మెల్యే సంజయ్ ఉలిక్కి పడడం ఎందుకు అని విమర్శించారు.మా తాతల..తండ్రుల కెళ్ళి కాంగ్రెస్ పార్టీ మాదే అంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది అన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు అనుకూలంగా అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీ..అనుకూలంగా రాకపోతే తిరుగుబాటు ఇదేనా మీ సిద్ధాంతం అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.అప్పుడున్న పరిస్థితులలో 1962 లో డి హనుమంత రావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, టికెట్ రాని వారు ప్రతిపక్షం లో ఉన్నారు1972 లో బలహీన వర్గాలకు చెందిన బి రాములు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే భూస్వాములుపెట్టుబడి వర్గాలు ఒక్కటయ్యి జే దామోదర రావు బలపరచి, రాములు ను ఓడించాయిరు అన్నారు.చొక్కరావు కాంగ్రెస్ పార్టీ నీ వీడి కరీంనగర్ నుండి జనతా పార్టీ నుండి పోటీ చేశారు.మీకు అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీ..లేకపోతే ఏ రాజకీయ పార్టీ అవకాశం వస్తే.. అదేనా మీ పార్టీ అని విమర్శించారు.దేశంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేశాను అన్నారు.అంజయ్య గొప్ప ప్రజాస్వామ్య వాది.రాజకీయాలకు పంచాయతీ సమితి ఎన్నికలను ప్రత్యక్షంగా నిర్వహించడంతో నా లాంటి వారికి పోటీ చేసే అవకాశం వచ్చింది.సమితి అధ్యక్షుడిగా విజయం సాధించానని తెలిపారు నేను ఒక్కడిని మినహా..ఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితుల్లో 13 మంది అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు.

అధికార పార్టీ కాంగ్రెస్ అయినప్పటికీ నా లోచన విధానానికి అనుగుణంగా నేను పార్టీ మారలేదు.. ప్రతిపక్షంలోనే ఉన్న అన్నారు.దీన్ని నేను తప్పు పట్టడం లేదు..అప్పుడున్న పరిస్థితిని.. అప్పటికి పార్టీ ఫిరాయింపు చట్టం లేదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మీ ఇంట్లో పుడితే బయటకు ఎందుకు పోయినట్లు..అని సంజయ్ కుమార్ ను నిలదీశారు.1984 లో నవంబర్ 23 లో ఉమ్మడి శాసన సభ రద్దు చేశారు.స్వాతంత్ర్య ఉద్యమం తర్వాత దేశం ప్రాణాలు ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారు. ఇందిరా గాంధీ త్యాగానికి చలించిపోయి..కాంగ్రెస్ లో చేరాను అన్నారు.టీడీపీలో రామారావు ను విభేదించి మంత్రి పదవికి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీ లో చేరిన విషయాన్ని గమనించాలి అన్నారు.నాలుగు దశాబ్దాల రాజకీయంలో ఏనాడు చలించలేదు. కాంగ్రెస్ పార్టీ విధానం నాకు శిరోదార్యం అని తెలిపారు.పార్టీ ఆదేశాల మేరకు 2008 లో కేసీఆర్ పై కరీంనగర్ ఎం పీ గా పోటీ చేసిన సూచించారు 2014 లోఉమ్మడి కరీంనగర్ నుండి ఒక్కడిని ఎన్నికయ్యను.294 సభ్యుల్లో కేవలం 24 మంది కాంగ్రెస్ సభ్యులుబుంటే అందులో నేను ఒకడిని అన్నారు.ప్రతిపక్ష అభ్యర్థిగా ఉంటానని తెలిసి కూడా జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యేగా నన్ను గెలిపించారు. జగిత్యాల ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు.నా బాధ్యత.. నా కర్తవ్యంగా భావించి బోర్నాపల్లి వంతెన అవసరం ఉందని వివరించి, నిధులు మంజూరు. చేయించగలిగాను అన్నారు.2019 లో పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా ఏకైక సభ్యుడిగా గెలిపించారు. ఎమ్మెల్సీ నాకు రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తిని ఇచ్చింది.శాసన మండలి లో బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై ఒక్కడినే పోరాటం చేసిన.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల సైనికుడిగా కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానం ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్న తెలిపారు రాజ్యాంగ పరిరక్షణ కోసం మాట్లాడుతున్న.కార్యకర్తలకు మనోధైర్యం చెప్పాల్సిన బాధ్యత నాపై లేదా.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చెమటోడ్చి అధికారంలోకి తీసుకు వచ్చారు అన్నారుబీఆర్ ఎస్లో 10 ఏళ్లు దౌర్జన్యం చేశారు.బీ ఆర్ ఎస్ దౌర్జన్యం తట్టుకోలేక యువకుడు సారంగాపూర్ అడవుల్లో ఉరివేసుకొని



ఆత్మహత్య చేసుకున్నాడు నిజం కాదా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడి పై రౌడీ షీట్ ఓపెన్ చేయించారు.టీ ఆర్ ఎస్ లో చేరనందుకు తుంగురు సర్పంచ్ ను సస్పెండ్ చేయించారని విమర్శించారు. ఇంకా మీ దౌర్జన్యం గురించి ఎన్ని చెప్పాలి ఇవి చాలవా అని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదేళ్లు పరోక్షంగా..మరో ఐదేళ్లు ప్రత్యక్షంగా పాలన చేశారు కదా ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని సంజయ్ కుమార్ కు జీవన్ రెడ్డి సవాలు విసిరారు.డబుల బెడ్రూమ్ ఆవిర్భావం ఎక్కడి నుండి వచ్చింది.. ఈ ఆలోచన విధానానికి రూపకల్పన చేసింది నేను కాదా అన్నారు.జగిత్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని ప్రభుత్వ భూమితో పాటు రైతుల నుండి భూమి సేకరించి, వారసత్వంగా ఆస్తి అనుభవించేలా200 ఎకరాల్లో 4000 వ్యక్తిగత ఇళ్లు మంజూరు చేయించి, నిర్మాణం చేపట్టినం.అప్పుడు కేటాయించిన ఇండిపెండెంట్ హౌస్ విలువ ప్రస్తుతం రెండు లక్షల కన్నా అధికముగా ఉన్నది..స్వతంత్రంగా ఇంటిని పూర్తి చేస్తే జీవన్ రెడ్డి కి, కాంగ్రెస్ ఎక్కడ పేరు వస్తుందో అని, ఇళ్లు కూల్చి వేసి, డబుల్ బెడ్రూమ్ చేపట్టడం నిజం కాదా..అని నిలదీశారు. వాస్తవాలు చర్చకు రావాలి సవాల్విస్తారు డబుల్ బెడ్రూమ్ లో మౌలిక వసతుల కల్పన కోసం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించినిధుల మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన.డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లబ్ధిదారులకు ఎన్నికల కు ముందే పట్టాలు పంపిణీ చేశారు కదా.. కేసీఆర్ కు సన్నిహితునివి కదా..మౌలిక వసతులు ఎందుకు కల్పించలేదు..నిధులు ఎందుకు తీసుకురాలేదు..జగిత్యాల లో మెడికల్ కళాశాల ఏర్పాటు విధాన పరమైన అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేశారు.రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు. దీనిలో భాగంగానే జగిత్యాలలో ఏర్పాటు చేస్తున్నారు.రాష్ట్రంలోని అన్ని ఐటిఐ కలశాలలు మంత్రి శ్రీధర్ బాబు అప్గ్రేడ్ చేశారు.

అభివృద్ధి ప్రజాస్వామ్యం లో పౌర హక్కు..అభివృద్ధి చేయడానికి ఏ ముసుగు వేసుకోవాల్సిన అవసరం లేదు..బోర్నపల్లి వంతెన ప్రజల హక్కుగా భావించి కెసిఆర్ నుండి మంజూరు తీసుకువచ్చి, 70 కోట్ల నిధులు మంజూరు చేయించిన.ఉమ్మడి రాష్ట్రంలో జేఎం టియు ఒకటే కేటాయిస్తే అది జగిత్యాలలో జే ఎం టీ యూ కలశాల ఏర్పాటు చేసిన.వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన.కోరుట్ల లో రత్నాకర్ రావు వెటర్నరీ కలశాల ఏర్పాటు చేశారు శాతవాహన యూనివర్సిటీ మంజూరు చేయించిన.నాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసిన.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జగిత్యాల లో నిరంతరం నీటి సరఫరా చేసిన. తైబజార్ చిట్టి రద్దు చేయించిన.అధికారంలో ఉన్నప్పుడు బలహీన వర్గాల హక్కులు కాపాడాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు.ఏం పీ టీ సీ మృతి చెందితే ఆ సీటు ఖాళీ గా ఉందని మండల అధ్యక్ష పదవి భర్తీ చేయలేదు.జగిత్యాల మున్సిపాలిటీ ఛైర్పర్సన్ కు మానసిక క్షోభతో రాజీనామా చేశారు.బలహీన వర్గాల హక్కులు కాపాడాలని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పంచాయతీ రాజ్ చట్టంలో సవరణ చేపట్టి, స్థానాలు భర్తీ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ పెద్దల సహకారం తో రాయికల్, పొలస, బీర్పూర్ సీపీడబ్ల్యు స్కీమ్ కోసం 15 కోట్లు మంజూరు చేయించిన.కేంద్రం ఎన్నికల పంచ్ న్యాయ్ లో రాహుల్ గాంధీ భాగంగా పార్టీ ఫిరాయిస్తే సభ్యత్వం రద్దు చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి ఏవిధముగా కట్టుబడి ఉందో..ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన వారికి ప్రాధాన్యత ఇస్తామని మీనాక్షి నటరాజన్ స్పష్టంగా చెప్పారు..ఎవరు ఎన్ని ఆడాంకులు సృష్టించినా కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడమే నా లక్ష్యం అన్నారు.రాహుల్ గాంధీ నీ ప్రధాన మంత్రి నీ చేయడమే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లక్ష్యం. అని మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కండ్లపల్లి మాజీ సర్పంచ్ చంద రాధా కిషన్ రావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బండ శంకర్, కాంగ్రెస్ నాయకులు పొలాస నందయ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఔషధాలపై సుంకాలు..

## ఫార్మా ఉత్పత్తులనూ వదలని డొనాల్డ్ ట్రంప్!




**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా ఉత్పత్తులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించిన ఆయన..త్వరలో ఔషధాలపై టారిఫ్‌లను విధించబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఎంతమేర విధించేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ దెబ్బకు దేశీయ ఫార్మా కంపెనీల షేర్లు కుప్పకూలాయి. మరోవైపు, విదేశాల్లో ఉన్న ప్లాంట్లను అమెరికాకు తరలిస్తే ఆయా కంపెనీలకు రాయితీలు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ నిర్ణయంతో అత్యధికంగా ఔషధాలను ఎగుమతి చేస్తున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనున్నది.

2024లో భారత్ నుంచి అమెరికాకు 12.73 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. అమెరికా హెల్త్‌కేర్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది ఎదురుదెబ్బలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎగుమతులతో అమెరికా హెల్త్‌కేర్ రంగం భారీ స్థాయిలో లాభపడుతున్నదని, 2022లో 219 బిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. 2013 నుంచి 2022 మధ్యకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు 1.3 ట్రిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. వచ్చే ఐదేండ్లలో జనరిక్ ఔషధాలతో ఆయ దేశానికి 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఆదాకానున్నదని పేర్కొంది.రాష్ట్ర ఫార్మా సంస్థలకు దెబ్బ..రాష్ట్రానికి చెందిన ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. అమెరికా ఎగుమతులపై అత్యధికంగా ఆధారపడివున్న రాష్ట్ర ఫార్మా సంస్థలకు ట్రంప్ నిర్ణయం షాక్‌నకు గురి చేసింది. అమెరికాకు ఎగుమతవుతున్న దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో తెలంగాణ వాటా 28.16 శాతంగా ఉండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం తెలంగాణ నుంచి వ్యాక్సిన్లు, ఫార్మాస్యూటికల్ ఔషధాలు 150 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.36,893 కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి.

మొత్తం దేశీయ ఎగుమతుల్లో రూ.1,16,182 కోట్ల ఎగుమతుల్లో వీటి వాటా 32 శాతంగా ఉన్నది. ఔషధాల దిగుమతులపై భారీ సుంకాలను విధించే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించడంతో ఫార్మా సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని మోతీలాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ సిద్ధార్థ తెలిపారు. దీంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేరు అత్యధికంగా 10 శాతం నష్టపోగా..మార్బన్స్ ఫార్మా షేరు 6.69 శాతం, వొకార్డ్ 5.14 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ 4.35 శాతం, అరబిందో ఫార్మా 3.54 శాతం చొప్పున పతనం చెందాయి. వీటితోపాటు లుపిన్ 3.09 శాతం, గ్లాండ్ ఫార్మా 2.27 శాతం, సన్ ఫార్మా 2.18 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.20 శాతం నష్టపోయాయి.




## అసలు గోల్డ్ రేటు ఎందుకు పెరుగుతుంది, ఎందుకు తగ్గుతుంది..

దేశంలో పసిడి ధరలు మళ్లీ పంజుకున్నాయి. రెండు రోజుల క్రితం ఈ ధరలు తగ్గుతాయని భావించిన వారికి మాత్రం నిరాశ ఎదురైంది. అయితే అసలు ఈ ధరలు ఎందుకు తగ్గుతాయి, ఎందుకు పెరుగుతాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

మొన్నటికి మొన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాలపై సుంకాలు విధించారు. ఆ తర్వాత ఈ నిర్ణయాన్ని అనేక దేశాలు వ్యతిరేకించాయి. దీంతో అమెరికా, భారత్ సహా అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా భారీగా పడిపోయాయి. ఆ క్రమంలో డాలర్ విలువ బలపడుతుందని, గోల్డ్ ధరలు దాదాపు 50 వేల స్థాయికి వచ్చే అవకాశం ఉందని నిపుణులు అన్నారు. కానీ తాజాగా మాత్రం బంగారం ధరలు మళ్లీ పుంజుకున్నాయి. పసిడి రేట్లు తగ్గుతాయని భావించిన సామాన్యులకు షాక్ తగిలింది. అయితే అసలు పసిడి రేట్లు ఎందుకు పెరుగుతాయి. ఎందుకు తగ్గుతాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

సురక్షితమైన పెట్టుబడిగా.. ప్రపంచంలో ఆర్థిక సంక్షోభాలు, ప్రభుత్వాల అప్పులు, వడ్డీ రేట్లు, పెరిగిన ఖర్చుల వంటి పరిస్థితుల్లో గోల్డ్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ఉదాహరణకి 2008 ఆర్థిక సంక్షోభం సమయంలో ప్రపంచంలో అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు పడిపోవడంతో గోల్డ్ ధరలు అత్యధికంగా పెరిగాయి. ఇది గోల్డ్‌ను భద్రతగా భావించే పెట్టుబడిదారుల ఆశయాన్ని మరింత పెంచింది. అనిశ్చితి సమయంలో గోల్డ్ సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు.

వడ్డీ రేట్లు కూడా..గోల్డ్ ధరలు, వడ్డీ రేట్లపై ఆధారపడి కూడా మారుతుంటాయి. సాధారణంగా వడ్డీ రేట్లు పెరిగితే, గోల్డ్ ధరలు తగ్గుతాయి. వడ్డీ రేట్లలో పెరుగుదల జరిగితే, పెట్టుబడిదారులు ఇతర పెట్టుబడులపై దృష్టి పెట్టి, గోల్డ్‌పై పెట్టుబడులు తగ్గించాలని కోరుకుంటారు. ఆ క్రమంలో వడ్డీ రేట్లు తగ్గించినప్పుడు, గోల్డ్‌కి డిమాండ్ పెరుగుతుంది.

సాంప్రదాయ ఉత్సవాలు..బంగారంను ఎక్కువగా ఆదరించే దేశాలలో భారతదేశం కూడా ఒకటి. ఈ క్రమంలో అనేక మంది పసిడిని ఒక్కసారిగా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించినా కూడా గోల్డ్ ధరలు పెరుగుతాయి. ప్రధానంగా వివాహాలు, పండుగలు, సాంప్రదాయ ఉత్సవాల వంటి సమయాలు కూడా గోల్డ్ కొనుగోళ్లపై ప్రభావం చూపుతాయి. ప్రపంచంలో చోటుచేసుకునే రాజకీయ సంఘటనలు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి. దేశాల మధ్య యుద్ధాలు, విదేశీ సంబంధాల ఉద్రిక్తత సహా పలు అంశాలు గోల్డ్ ధరల మార్పులకు కారణమవుతాయి.

చెల్లింపుల మార్పులు..భూకంపాలు, వరదలు, అగ్ని ప్రమాదాల వంటి విపత్తులు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ విపత్తులు పలు దేశాల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపిస్తాయి. దీంతోపాటు గోల్డ్ ధరలు ప్రపంచ డాలర్‌తో అనుసంధానంగా మారుతుంటాయి. డాలర్ విలువ పెరిగితే, గోల్డ్ ధరలు తగ్గే అవకాశముంది. డాలర్ విలువ తగ్గితే, పసిడి ధరలు పెరుగుతాయి. డాలర్ జారీ చేస్తున్న దేశాల ప్యాకేజీలతో సంబంధాలు, జాతీయ చెల్లింపుల మార్పులు, ఇతర కారకాలు కూడా గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తాయి.

తగ్గుతుందన్నారు..కానీ ఏకంగా రూ.29,400 పెరిగిన పసిడి

మొన్నటి వరకు ధరలు తగ్గుతాయని భావించిన గోల్డ్ ప్రియులకు బ్యాడ్ న్యూస్ వచ్చేసింది. ఎందుకంటే తాజాగా వీటి ధరలు భారీగా పెరిగాయి. ఎంతలా అంటే 100 గ్రాములకు ఏకంగా రూ.29,400 పెరిగింది. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

దేశంలో పసిడి ధరలు మరోసారి షాక్ ఇచ్చాయి. బంగారం ధర వరుసగా రెండోసారి గురువారం భారీగా పెరిగింది. ప్రధానంగా అమెరికా-చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా వీటి ధరలు పుంజుకున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఒకదానిపై మరొకటి సుంకాలను ప్రకటిస్తున్న నేపథ్యంలోనే బంగారం ధరలు పెరగడం విశేషం. ఈ క్రమంలో ఏప్రిల్ 10, 2025న హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.2,940 పెరిగి, రూ.93,380కి చేరింది. అంటే 100 గ్రాములకు ఏకంగా రూ.29,400 పెరిగింది. మరోవైపు 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.2,700 పెరిగింది, రూ.85,600కి చేరుకుంది. ఇక 18 క్యారెట్ల బంగారం ధర కూడా వరుసగా రూ.2,210 పెరిగి, ప్రస్తుతం రూ.70,040 స్థాయికి చేరుకుంది.

కారణాలివేనా..ఈ బంగారం ధరల పెరుగుదల ప్రధానంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల విషయంలో వెనక్కి తగ్గడం సహా యుద్ధ పరిస్థితులు, ఎకానమీ మీద ప్రభావం చూపించాయి. దీంతో పసిడికి జాతీయ డిమాండ్ కూడా పెరిగింది. ఇలాంటి అంశాలు మార్కెట్ పరిస్థితులను ప్రభావితం చేయడంతో బంగారం ధరలు పైపైకి చేరాయి. ఈ క్రమంలో గత వారం పడిపోయిన ధరలను మళ్లీ పుంజుకునేలా చేశాయి. దీంతో సామాన్యులు ఇప్పుడు పసిడి కొనుగోలు చేయాలంటే ఆలోచించే పరిస్థితి ఏర్పడింది.

ఇంకా పెరుగుతాయా..వాణిజ్య యుద్ధంతో పాటు, భవిష్యత్ ఆర్థిక సంక్షోభంపై అనిశ్చితి కూడా బంగారం ధరలను ప్రభావితం చేసింది. రిస్క్ సెంటిమెంట్లు అంటే ఆర్థిక పరిస్థితులపై అనిశ్చితి, ఇన్వెస్టర్లను బంగారం లాంటి సురక్షిత పెట్టుబడుల వైపు ఆకర్షిస్తోంది. వడ్డీ రేట్ల అంచనాలు తగ్గడం, ద్రవ్యోల్బణం వంటి అంశాలు కూడా బంగారం ధరలను ప్రభావితం చేశాయి. భవిష్యత్‌లో అమెరికా, చైనా మధ్య సుదీర్ఘ వాణిజ్య యుద్ధం కొనసాగితే, బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

వెండి ధరలు కూడా.. హైదరాబాద్‌లో వెండి ధరలు కూడా ఈ రోజు భారీగా పెరిగాయి. వెండి ధర ఒక కిలోకు రూ.2,000 పెరిగి రూ.1,04,000 వద్ద ట్రేడవుతోంది. అలాగే, 100 గ్రాముల వెండి ధర రూ.200 పెరిగి రూ.10,400కి చేరుకుంది. ఇది బంగారం ధరల పెరుగుదలతోపాటు సమన్వయం అయ్యి, వెండి కూడా ఒక లాభం సాధించడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా బంగారం సురక్షితమైన పెట్టుబడిగా మారింది, అందుకే ఇన్వెస్టర్లు బంగారాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు.







## రూ.1000 పెట్టుబడి.. 10 ఏళ్లలో కోటీశ్వరులు..

అనేక మంది కూడా ఎలాగైనా కోటీశ్వరులు కావాలని భావిస్తుంటారు. కానీ తక్కువ మంది మాత్రమే ఆచరణలో పాటిస్తారు. మీరు తలుకుంటే రోజుకో వెయ్యి సేవ్ చేస్తే చాలు, ఈజీగా కోటీశ్వరులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అది ఎలా అనే విషయాలను చిన్న చిన్న ఉద్యోగాలు చేసే అనేక మంది కూడా కోటీశ్వరులు కావాలని భావిస్తుంటారు. కానీ వారు కష్టపడి శ్రమిస్తూ, వచ్చే జీతాన్ని ఇంటి కిరాయి సహా పలు రకాల ఈఎంఐల కోసం కట్టేస్తూ మిగిలిన మొత్తంతో సాధారణం జీవనం గడిపేస్తారు. ప్రతి నెలలో కూడా మిగిలిన మొత్తాన్ని సేవ్ చేయాలని భావిస్తుంటారు. కానీ అది కుదరకపోగా వచ్చే ఆకస్మిక ఖర్చుల కారణంగా మరికొంత మంది అప్పులు చేస్తుంటారు. అయితే ఈ కష్టాలు వారిని కోటీశ్వరులుగా మార్చేందుకు ఇబ్బందులను సృష్టిస్తుంటాయి.

ప్రభుత్వ స్కీంల ద్వారా.. కానీ ప్రతి నెలలో కూడా జీతం వచ్చిన తర్వాత లేదా ప్రతి రోజు కొంత మొత్తాన్ని క్రమం తప్పకుండా సేవ్ చేస్తే ఈజీగా కోటీశ్వరులు కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అది ఎలా సాధ్యం, నెలకు ఎంత కట్టాలి, ఎన్నేళ్లు కట్టాలనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. అయితే తక్కువ కాలంలో అంటే 10 ఏళ్లలో కోటీశ్వరులు కావాలంటే సాధారణ ప్రభుత్వ స్కీంల ద్వారా సాధ్యం కాదని చెప్పవచ్చు. దీనికి ఉన్న మార్గాలలో సిప్ లేదా స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్ మెంట్ ఉన్నాయి. వీటిలో సిప్ విధానంలో రిస్క్ తక్కువ, కాబట్టి దీనిలో క్రమం తప్పకుండా సేవింగ్ చేస్తే మీరు మీ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ఇలా చేస్తే కోటి రూపాయలు.. ఈ క్రమంలో మీరు రోజుకు వెయ్యి రూపాయలు సేవ్ చేసి, సిప్ విధానంలో పెట్టుబడులు చేస్తే 10 ఏళ్లలో కోటీశ్వరులు కావచ్చు. ఈ నేపథ్యంలో రోజుకు 1100 అంటే, నెలకు రూ. 33 వేలు ఇన్వెస్ట్ చేయాలి. ఇలా మీరు క్రమం తప్పకుండా 10 సంవత్సరాలలో రూ. 39,60,000 లక్షలు పెట్టుబడి చేయాల్సి ఉంటుంది. కానీ మీకు ఆ తర్వాత రూ. 1,01,99,642 లభిస్తాయి. అంటే మీకు వడ్డీ రూపంలోనే రూ. 62,39,642 లక్షలు లభిస్తాయి.

రాబడి రేటు.. ఇక్కడ మీరు పెట్టుబడి చేసిన మొత్తంపై సంవత్సరానికి సగటున 18 శాతం రాబడిని పొందినట్లయితే, మీరు పదేళ్లలో కోటి రూపాయలు దక్కించుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్లో సంవత్సరానికి సగటున 12-21% రాబడిని ఇచ్చే అనేక మ్యూచువల్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి. అయితే, రాబడి రేటు అనేది హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అందువల్ల మెచ్యూరిటీ మొత్తం పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.గమనిక: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం సాధారణ గణన మాత్రమే, పెట్టుబడి సలహా కాదు. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు మార్కెట్ పరిస్థితులకు లోబడి ఉంటాయి. మీకు పెట్టుబడి చేయాలని ఆసక్తి ఉంటే నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.




## హెల్తీ డ్రింక్‌తో 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..



ఈ వేసవిలో అల్లం, పసుపుతో కలిపి తయారుచేసిన హెల్తీ డ్రింక్ తాగితే 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

సమ్మర్‌లో హైడ్రేషన్ కోసం చాలా మంది రకరకాల పానీయాలు తీసుకుంటారు. అయితే, మనం తీసుకునే పానీయాలు కేవలం హైడ్రేషన్ కోసం మాత్రమే కాకుండా మనకు రోగనిరోధక శక్తిని పెంచేలా సహాయపడే పోషకాలను కలిగి ఉండాలి. ఈ వేసవిలో అల్లం, పసుపుతో కలిపి తయారుచేసిన హెల్తీ డ్రింక్ తాగితే 5 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

1. రోగనిరోధక శక్తి..వేసవి కాలం వేడిని మాత్రమే కాకుండా ఇన్ఫెక్షన్లు, కాలానుగుణ ఫ్లూ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. పసుపు, అల్లంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు అనారోగ్యాలకు చెక్ పెడతాయి. ఈ రెండు సహజంగా రోగనిరోధక శక్తిని పెంచేలా పనిచేస్తాయి. మీ శరీరం ఇన్ఫెక్షన్లను నిరోధించడంలో అల్లం, పసుపు నీరు ఎంతగానో సహాయపడుతుంది.
2. జీర్ణక్రియ..వేసవిలోట అల్లం, పసుపుతో కలిపిన హెల్తీ డ్రింక్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తుంది. జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. పసుపు పేగులోని మంటను తగ్గిస్తుంది. ఉదయం పూట అల్లం, పసుపు నీరు తాగితే ఉబ్బరం తగ్గిపోవడంతో పాటు పేగు ఆరోగ్యంగా ఉంటుంది.
3. సహజ డిటాక్సిఫైయర్..వేడి వాతావరణం తరచుగా శరీరంలో అలసట, టాక్సిన్ పేరుకుపోవడానికి దారితీస్తుంది. అల్లం, పసుపు నీరు కాలేయ పనితీరుకు సహాయపడుతాయి. వాటి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు రక్తాన్ని శుభ్రపరచడానికి, చర్మంను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది .
4. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది..వేసవిలో చాలా మంది ఎక్కువుగా కీళ్ల నొప్పులు, వాపు సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి అల్లం, పసుపుతో కలిపి చేసిన హెల్తీ డ్రింక్ ఎంతగానో సహాయపడుతుంది. ఈ పానీయం వాపును తగ్గించడంలో సహాయపడటమే కాకుండా నొప్పిని కూడా త్వరగా తగ్గిస్తుంది.
5. చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది..డీహైడ్రేషన్, వేడి చర్మాన్ని దెబ్బతీస్తాయి. అల్లం, పసుపు నీరు ముఖంపై ఉన్న మొటిమలను తగ్గించడం మాత్రం కాకుండా, సూర్యరశ్మి వల్ల కలిగే నష్టాన్ని కూడా తగ్గిస్తుంది. అంతేకాకుండా, చర్మానికి లోపలి నుండి సహజమైన మెరుపును ఇస్తుంది.

## బీపీ, షుగర్ ఉన్నవాళ్లు లెమన్ గ్రాస్ టీ తాగవచ్చా..



పాలతో తయారుచేసే సాధారణ టీ, గ్రీన్ టీల కంటే నిమ్మ గడ్డితో చేసే టీని సహజ హెర్బల్ పానీయంగా పరిగణిస్తారు ఆరోగ్య నిపుణులు. కెఫీన్ లేని లెమన్ గ్రాస్ టీ తాగితే లెక్కలేనన్ని ఉపయోగాలు. మరి, బీపీ లేదా షుగర్ ఉన్నవారికి ఈ టీ తాగితే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి. తాగొచ్చా.. తాగకూడదా..ఈ రోజుల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్ గురించి శ్రద్ధ తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. తినే, తాగే ప్రతి పదార్థం గురించి అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ఇన్‌ఫ్లూయెన్సర్లు చెప్పే టిప్స్ ఆచరణలో పెడుతున్నారు. అలా ఈ మధ్య ఫుడ్ అండ్ హెల్త్ వ్లోగర్స్ వల్ల లెమన్ గ్రాస్ టీ బాగా ట్రెండ్ అయింది. కెఫీన్ అసలే లేని ఈ హెర్బల్ టీ వల్ల బరువు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తుందనేది వాస్తవమే. అయినప్పటికీ నిమ్మగడ్డితో చేసిన టీ అందరికీ ఇది సురక్షితమా.. కాదా.. అని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

నిమ్మగడ్డి టీ ఉపయోగాలు.. వేగంగా బరువు తగ్గేందుకు, జీర్ణక్రియ మెరుగుపర్చేందుకు లెమన్ గ్రాస్ టీలోని ఔషధ గుణాలు ఎంతో ఉపయోగపడుతాయి. ఇది తాగిన వెంటనే ఉత్సాహం వస్తుంది. డీ హైడ్రేషన్ సమస్య తొలగిపోతుంది. ఒత్తిడి తగ్గిపోయి హుషారుగా ఉంటారు. నిమ్మగడ్డిలోని విటమిన్ రోగనిరోగధశక్తిని పెంచి ఏ వ్యాధులు రాకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. టిటాక్సిఫైయింగ్ గుణాల వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడి కాంతివంతంగా కనిపిస్తారు.

లెమన్ గ్రాస్ టీ అందరికీ సరిపడకపోవచ్చు. అది తెలియక సోషల్ మీడియాలో చూసి ఆలోచించకుండానే లెమన్ గ్రాస్ టీ తాగడం ప్రారంభిస్తే అది ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. ముఖ్యంగా ఈ వ్యక్తులు దీన్ని తాగకూడదు.

1. ప్రెగ్నెన్సీ.. గర్భిణీ స్త్రీలు లెమన్ గ్రాస్ టీ తాగితే గర్భాశయ సంకోచించి హానికరం కావచ్చు. రక్తపోటులో మార్పులు రావచ్చు. కాబట్టి, గర్భిణీ స్త్రీలు నిమ్మకాయ టీని నివారించాలి లేదా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే దానిని తీసుకోవాలి. అలాగే పిల్లలకు పాలిచ్చే స్త్రీలు కూడా ఈ టీ తాగకూడదు.
2. తక్కువ రక్తపోటు.. లెమన్‌గ్రాస్ టీ తాగితే శరీరంలోని మలినాలు మూత్ర విసర్జన ద్వారా తొలగిపోతాయి. ఇది శరీరం నుంచి అదనపు నీరు, సోడియంను బయటకు పంపడంలో సహాయపడుతుంది. కానీ, ఈ టీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. ఎందుకంటే ఇది రక్తపోటును మరింత తగ్గిస్తుంది. బలహీనత, తల తిరగడం, మూర్ఛ వంటి సమస్యలను కలిగిస్తుంది.
3. కిడ్నీ, కాలేయ సమస్యలు ఉన్నవారు.. లెమన్‌గ్రాస్ టీ శరీరాన్ని డీటాక్సిఫైయింగ్ చేయడంలో సహాయపడుతుంది. అప్పటికే మూత్రపిండాలు లేదా కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవారికి మాత్రంఇది హానికరం.
4. మెడిసిన్స్.. ఏవైనా వ్యాధులకు మందులు వాడుతున్నట్లయితే నిమ్మగడ్డితో చేసిన టీ తాగకపోవడమే మంచిది. ముఖ్యంగా మీరు మధుమేహం, రక్తపోటు, రక్తం పలుచబరిచే మందులు లేదా మూత్రపిండాలకు సంబంధించిన మందులు తీసుకుంటుంటే.. అది వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు లేదా పెంచవచ్చు. కాబట్టి, వైద్యుడి సలహా లేకుండా దీనిని తీసుకోకూడదు.
5. అలెర్జీలు..కొంతమందికి నిమ్మగడ్డి అలెర్జీ కావచ్చు. చర్మంపై దద్దుర్లు, దురద, వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా మరేదైనా అలెర్జీ సమస్యలు ఎదురైతే వెంటనే ఈ టీ తీసుకోవడం మానేయండి.

## ఆహార పదార్థాలను ఉప్పుతో కలిపి తింటే డేంజర్..



మన రోజువారీ ఆహారంలో వివిధ రకాల ఆహారాలు ఉంటాయి. అయితే, ఈ ఆహార పదార్థాలను ఉప్పుతో తింటే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..ఉప్పు లేకుండా ఏ ఆహారం తినలేం. అది లేకుండా ఏ వంట చేసినా దాని రుచి అసంపూర్ణంగా ఉంటుంది. అలా అని అన్ని ఆహారాలలో ఉప్పు వేసుకోవడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి హానికరం అని అంటున్నారు. కొన్ని ఆహార పదార్థాలను ఉప్పుతో కలిపి తింటే మన ఆరోగ్యానికి ప్రాణాంతకం అని చెబుతున్నారు. అయితే, వేటిని ఉప్పుతో కలిపి తినడం మంచిది కాదో ఇప్పుడు తెలుసుకుందాం..

పెరుగు..ఆయుర్వేదం ప్రకారం, పెరుగును ఉప్పుతో తినడం ఏ మాత్రం మంచిది కాదు. ఇంట్లో తయారుచేసిన పెరుగులో సహజ ఉప్పు ఉంటుంది. పెరుగులో ఉప్పును కలిపి తినడం వల్ల ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా చనిపోతుంది. అంతేకాకుండా, ఉప్పు రక్తపోటును కూడా పెంచుతుంది. కాబట్టి, పెరుగును తినేటప్పుడు ఉప్పును వేసుకోకపోవడం ఆరోగ్యానికి మంచిది.రసం..చాలా మంది రసంలో రుచిని పెంచడానికి ఉప్పు వేస్తారు. అయితే, ఉప్పు రసంలోని పోషకాల పరిమాణాన్ని తగ్గిస్తుంది. రసంలో మనం ఉప్పు వేస్తే దానిలోని పోషకాలు శరీరానికి అందవు. మనం రసంలో ఉప్పు కలపడం వల్ల ఉప్పు పరిమాణం పెరుగుతుంది. కాబట్టి, కూరగాయల రసాలు లేదా పండ్ల రసాలను తీసుకునేటప్పుడు ఉప్పు లేకుండా తీసుకోండి.ఫ్రూట్ సలాడ్..మీరు పండ్ల రసంలో ఉప్పు వేసుకోవడం లేదా ఉప్పు కలిపిన పండ్లను తినడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఉప్పు కలిపిన పండ్లు నీటి నిలుపుదల సమస్యలను కలిగిస్తాయి. ఇది శరీరంలో వాపుకు కారణమవుతుంది. ఈ కారణంగా రక్తపోటు, మూత్రపిండాల సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

# జాక్ మూవీ రివ్యూ



సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన సినిమా 'జాక్'. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాను 'బొమ్మరిల్లు' భాస్కర్ డైరెక్ట్ చేశారు. మరి 'జాక్' ప్రేకకులను మెప్పించిందో లేదో తెలుసుకుందాం!"డీజే టిల్లు, టిల్లు స్క్వేర్" తో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్నాడు స్టార్ బోయ్ సిద్ధు జొన్నలగడ్డ. ఇదే ఊపులో 'జాక్' మూవీతో హ్యాట్రిక్ కొట్టేస్తాడని అంతా అనుకున్నారు. కానీ ఇందులో హీరో తండ్రి చెప్పినట్టు 'జాక్ ఆఫ్ ఆల్... మాస్టర్ ఆఫ్ నన్'గా హీరో క్యారెక్టర్ ఉండటంతో సిద్ధుకు ఎదురుదెబ్బ తగిలింది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ ప్రొడ్యూస్ చేసిన 'జాక్' కథ, కథనాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

కథ విషయానికొస్తే...ఇందులో హీరో సిద్ధు జొన్నలగడ్డ పేరు పాబ్లో నెరూడా! ఇదేం పేరు అనే సందేహం ప్రేక్షకులకు కలగొచ్చు. చిలీ దేశానికి చెందిన ప్రముఖ కవి, రాజకీయ నాయకుడి పేరది. ఆయన కవితలతో కనెక్ట్ అయిన సిద్ధు తల్లి కొడుక్కి ఆ పేరు పెడుతుంది. అయితే ఈ కుర్రాడు జాక్ ఆఫ్ ఆల్... మాస్టర్ ఆఫ్ నన్ అన్నట్టుగా చిన్నప్పటి నుండి పెద్దయ్యే వరకూ రకరకాల ప్రయత్నాలు చేస్తాడు, కోచింగ్స్ తీసుకుంటాడు. కానీ ఎవ్వరూ అతన్ని మాస్టర్ గా చేయలేకపోతారు. చిన్నప్పటి నుండి తల్లి చెప్పినట్టు అందరూ గర్వపడే స్థితికి చేరుకుంటాననే నమ్మకం పాబ్లోకు ఉంటుంది. టెర్రరిస్టుల కారణంగా తల్లి దుర్మరణం చెందడంతో అమ్మలాంటి మాతృదేశానికి సేవ చేయడానికి 'రా'లో చేరాలనుకుంటాడు పాబ్లో. అయితే అతని దుందుడుకు వైఖరి కారణంగా అది సఫలీకృతం కాదు. కానీ ఏదో ఒక రోజు తనకు 'రా' నుండి పిలుపు వస్తుందనే నమ్మకంతో ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే టెర్రరిస్టుల ఆగడాలను అరికట్టడానికి రంగంలోకి దిగేస్తాడు. అదే సమయంలో భారత్ లోకి అత్యాధునిక ఆయుధాలను దొడ్డి దారిన తీసుకొచ్చి, నాలుగు నగరాలలో పేలుళ్ళకు ఉగ్రవాదులు పాల్పడబోతున్నారని 'రా' అధికారి మనోజ్ (ప్రకాశ్ రాజ్)కు తెలుస్తుంది. ఉగ్రవాదుల కుట్రను భగ్నం చేయాలని అతని బృందం బయలు దేరుతుంది. ఒకే ఆపరేషన్ ను ఇటు మనోజ్, అటు పాబ్లో చేసినప్పుడు ఎలాంటి గందరగోళం నెలకొంది? పాబ్లో అతి వల్ల 'రా' టీమ్ ఎలాంటి ఇబ్బందుల్లో పడింది? ఫైనల్ గా పాబ్లో, రా బృందం టెర్రరిస్టుల అటాక్ నుండి దేశాన్ని ఎలా కాపాడారు? అనేదే 'జాక్' కథ.సినిమా ఎలా ఉందంటే...దర్శకుడు 'బొమ్మరిల్లు' భాస్కర్ 'జాక్' మూవీకి 'కొంచెం క్రాక్' అనే ట్యాగ్ లైన్ కరెక్ట్ గా పెట్టారు. దీనిని చూస్తున్నంత సేపు సిద్ధు క్యారెక్టరైజేషన్ కొంచెం కాదు... చాలా పెద్ద క్రాక్ అనిపిస్తుంది. ఇలాంటి కథలు అనేకం ఇప్పటికే వచ్చాయి. టెర్రరిస్టులు దేశంలో పలు చోట్ల దాడికి యత్నించడం, దాన్ని హీరో లేదా అతని బృందం భగ్నం చేయడమనేది ఇవాళ ఉత్తేజాన్ని కలిగించే పాయింట్ కానే కాదు. అయితే... ఆ కుట్రలను ఎలా అడ్డుకుంటారనేదే ఉత్సుకతను కలిగిస్తుంది. అదే ఆడియెన్స్ కు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ను చూసిన భావన కలిగిస్తుంది. కానీ దీనిని ఇందులో పెద్ద కామెడీగా చూపించారు. టెర్రరిస్టుల అటాక్స్ ను, వారిపై చేసే ఎదురుదాడిని బొమ్మలాట మాదిరిగా పిక్చరైజ్ చేశారు. క్లయిమాక్స్ అయితే మరీ దారుణం! 'రా' సంస్థ పట్ల, అందులోని అధికారుల పట్ల జాలి కలిగించేలా ఇందులోని కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. ఇక హీరో, హీరోయిన్ల లవ్ ట్రాక్ గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. హీరోను ట్రాప్ చేయాలని హీరోయిన్ చేసే ప్రయత్నాలు చికాకును కలిగిస్తాయి. లేడీ డిటెక్టివ్ గా ప్రూవ్ చేసుకోవడానికి ఆమె పడే పాట్లు ఆడియెన్స్ మెప్పును పొందవు సరికదా ఇదేం గోల అనేట్టు చేస్తాయి. హీరోకు అతని తల్లికి ఉన్న అనుబంధాన్ని మాత్రం కాస్తంత హార్ట్ టచ్చింగ్ గా చూపించారు. ఫాదర్, సన్ ట్రాక్ ఏమంత కొత్తగా లేదు. వెరశీ దర్శకుడు భాస్కర్ ఏదో తీయాలని ఏదో తీసినట్టుగా అనిపిస్తుంది. కొన్ని సీన్స్ లో దర్శకుడు భాస్కర్ తన డామినేషన్ ను చూపడానికి ట్రై చేస్తే... మరి కొన్ని సీన్స్ లో హీరో సిద్ధు డామినేట్ చేయడానికి ప్రయత్నించినట్టుగా ఉంది. మొత్తం మీద వీరిద్దరూ కలిసి ఓ రుచీపచీ లేని కిచిడీని తయారు చేశారు.నటీనటులు... సాంకేతిక నిపుణులు...నటీనటుల విషయానికి వస్తే... సిద్ధుకు ఈ పాత్ర కేక్ వాక్ లాంటిది. అలానే చాలా ఈజ్ తో చేశాడు. అయితే 'టిల్లు' పాత్రను ఇంకా తన భుజాల మీద నుండి దింపడానికి సిద్ధు ఇష్టపడటం లేదని కొన్ని కామెడీ సీన్స్ చూస్తుంటే అనిపిస్తుంది. 'బేబి' మూవీతో ఓవర్ నైట్ గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య కు సెకండ్ ఫిల్మ్ 'లవ్ మీ'లో మంచి పాత్రే దక్కింది కానీ సక్సెస్ లభించలేదు. ఇందులో పాత్ర నటిగా ఆమెకు పేరు తెచ్చిపెట్టేది కూడా కాదు. ఇతర ప్రధాన పాత్రలను ప్రకాశ్ రాజ్, సుబ్బరాజు, నరేశ్, బిందు చంద్రమౌళి, బ్రహ్మాజీ, సంజయ్ స్వరూప్, రవిప్రకాశ్, రాహుల్ దేవ్ తదితరులు పోషించారు.

# నేను వేరే పెళ్లి చేసుకోవాలని అనుకున్నా కాని..



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణూ దేశాయ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. నటిగా, నిర్మాతగా, దర్శకురాలిగా సత్తా చాటింది. పవన్ కళ్యాణ్ నుండి విడిపోయిన తర్వాత రేణూ తన పిల్లలని చూసుకుంటూ కాలంగ గడుపుతుంది. ఈ మధ్య టైగర్ నాగేశ్వరరావు అనే సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ కాకపోవడంతో సైలెంట్ అయింది. అయితే సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రేణూ దేశాయ్ అప్పుడప్పుడు పలు ఇంట్రెస్టింగ్ విషయాలని షేర్ చేస్తూ వార్తలలో నిలుస్తుంటుంది. పవన్ నుండి విడిపోయాక రేణూ దేశాయ్ మళ్లీ పెళ్లి చేసుకోలేదు.

అప్పట్లో తాను ఎవరినో పెళ్లి చేసుకుంటుందని, ఎంగేజ్‌మెంట్ కూడా అయిపోయిందని వార్తలు వచ్చాయి. కాని రేణూ మాత్రం ఇప్పటికీ సింగిల్‌గానే ఉంది. తాజాగా తన రిలేషన్ గురించి మాట్లాడుతూ.. అప్పట్లో నేను అరేంజ్డ్ నిశ్చితార్థం చేసుకోవాలి, వేరే రిలేషన్ షిప్‌లోకి వెళ్లాలి అని అనుకున్నాను. అయితే పెళ్లి చేసుకుంటే పిల్లలకి సరైన న్యాయం చేయలేనేమో అని ఆగాను. ఇప్పుడు పిల్లలు ఎదుగుతున్నారు. నేను వేరే జీవితం మొదలు పెడితే వారికి పూర్తి సమయం కేటాయించలేను. అందుకే వేరే రిలేషన్‌లోకి వెళ్లలేదు. ఆద్యకి 18 ఏళ్ళు దాటాక తనంతట తాను అన్ని పనులు చేసుకునే స్థాయికి వచ్చాక, తాను బిజీ అయ్యాక పెళ్లి గురించి ఆలోచిస్తానంటూ రేణూ కామెంట్ చేసింది. అంటే భవిష్యత్తులో రేణు దేశాయ్ రెండో పెళ్లి చేసుకొనే అవకాశాలు ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. ఇక అకీరా నందన్ వెండితెర ఎంట్రీ గురించి కూడా రేణూ దేశాయ్ మాట్లాడింది. అకిరాని రామ్ చరణ్ లాంచ్ చేస్తున్నాడని వస్తున్న వార్తలు అవాస్తవం. నాకు కూడా అలాంటి చాలా ఆర్టికల్స్ వస్తాయి. అవి అకిరాకి పంపుతాను. నాకెందుకు పంపుతావు ఇలాంటివి అని ఇద్దరం నవ్వుకుంటాం. ఓజీ సినిమాలో అకిరా నటించట్లేదు. అకిరా యాక్టింగ్ చేస్తే నేనే అధికారికంగా చెప్తాను. అతనికి యాక్టింగ్ ఆలోచన వచ్చినా నేనే చెప్తాను. అప్పటిదాకా మీ వ్యూస్ కోసం అకిరా గురించి అలాంటి తప్పుడు థంబ్ నెయిల్స్ ఆపండి. కొంతమంది అకీరాని తిడుతున్నారు. అకిరా వస్తే హీరో కొడుకు, నెపోటిజం అని అంటున్నారు. నేను అయితే ఇదే చేయాలని ఏమి చెప్పలేదు. తనకి ఏం నచ్చితే అదే చేయమని చెప్పాను అని రేణూ స్పష్టం చేసింది.

# అరుదైన ఘనత



షారుఖ్, కాజల్ కాంస్య విగ్రహాలు

ఈ యేడాదితో షారుఖ్ ఖాన్, కాజోల్ – ఆల్ టైమ్ హిట్ – 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' 30 ఏళ్ళు పూర్తి చేసుకుంటోంది... ఇప్పటికే ఎన్నో రికార్డులు నెలకొల్పిన ఆ సినిమా కీర్తి కిరీటంలో మరో రత్నం చేరబోతోంది... సినిమా రన్నింగ్ లో వరల్డ్ వైడ్ గా రికార్డ్ సృష్టించిన మూవీ 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే'. ఈ చిత్రం 1995 అక్టోబర్ 20న విడుదలై అఖండ విజయం సాధించింది. అప్పటి నుంచీ ఇప్పటి దాకా ముంబైలోని మరాఠా మందిర్ థియేటర్ లో 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' ప్రదర్శితమవుతూనే ఉండడం విశేషం! ఆరంభంలో రెగ్యులర్ షోస్ తో పరుగులు తీసిన ఈ చిత్రం తరువాత కొన్నేళ్ళుగా రోజుకు ఓ ఆటతో రన్ అవుతూనే ఉండడం గమనార్హం! ఇంతటి రన్ చూసిన చిత్రరాజం ప్రపంచంలోనే ఏదీ లేదని సినీపండిట్స్ అంటూ ఉంటారు. ఈ సినిమా రాబోయే అక్టోబర్ 20తో ముప్పై ఏళ్ళు పూర్తి చేసుకుంటోంది. మూడు దశాబ్దాలుగా ఓ సినిమా ఒకే థియేటర్ లో నడవడమే ఓ గ్రేటెస్ట్ రికార్డ్! కాగా ఈ సినిమా కీర్తి కిరీటంలో మరో రత్నం చేరబోతోందని టాక్.కథానుగుణంగా 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' సినిమా కొంత భాగం లండన్ లోనూ చిత్రీకరణ జరుపుకుంది. కథలో హీరో, హీరోయిన్ తొలిసారి కలుసుకొనే సీన్ ను లండన్ లోని లెయ్ సెస్టర్ ఏరియాలో చిత్రీకరించారు... ఇప్పుడు అదే ఏరియాలో హీరోహీరోయిన్లు షారుఖ్ ఖాన్, కాజోల్ కాంస్య విగ్రహాలను నెలకొల్పనున్నారట... ఇప్పటి దాకా లెయ్ సెస్టర్ స్క్వేర్ లో గ్రేటెస్ట్ ఇంగ్లిష్ మూవీస్ కు సంబంధించిన కొన్ని కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేశారు... వాటిలో లారెల్ – హార్డీ, జీన్ కెల్లీ, మేరీ పాపిన్స్ వంటివారి బొమ్మలతో పాటు 'మిస్టర్ బీన్, హారీ పాటర్' లాంటి లెజెండ్స్ బ్రాంజ్ స్టాచ్యూస్ నెలకొల్పారు... ఆ విగ్రహాల సరసన 'దిల్ వాలే దుల్హనియా లే జాయంగే'లోని షారుఖ్ ఖాన్, కాజోల్ బొమ్మలు కూడా చోటుచేసుకోవడం విశేషం! ఓ ఇండియన్ సినిమాకు లెయ్ సెస్టర్ స్క్వేర్ లో ఈ గౌరవం లభించడం ఇదే మొదటి సారి.

ప్రఖ్యాత దర్శక నిర్మాత యశ్ చోప్రా తన తనయుడు ఆదిత్య చోప్రా దర్శకత్వంలో 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' నిర్మించారు. 1995 బ్లాక్ బస్టర్ హిట్ గా ఈ చిత్రం నిలచింది... ఈ సినిమాతో ఒక్కసారిగా షారుఖ్ ఖాన్ స్టార్ డమ్ నింగిని తాకింది. అంతటి ఘనచరిత్ర గల ఈ సినిమాకు లండన్ లో కాంస్య విగ్రహాలు ఆవిష్కరించడమే ఓ రికార్డ్! కాగా, అభిమానులకు ఆనందం పంచేందుకు మే 29 నుండి జూన్ 21 వరకు అంటే దాదాపు 24 రోజుల పాటు సంగీత కార్యక్రమం సాగనుంది. మాంచెస్టర్ ఒపెరా హౌస్ లో జరిగే ఈ మ్యూజిక్ ప్రోగ్రామ్ విశాల్ – శేఖర్ 18 ఒరిజినల్ సాంగ్స్ తో అలరించనుంది. నెల్ బెంజమిన్ లిరిక్స్ తో ఈ సంగీత విభావరి సాగనుంది. సిల్వర్ స్క్రీన్ నుండి బ్రాంజ్ స్టాచ్యూ దాకా వచ్చిన 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' ఇంకా ఏ యే తీరుల అలరిస్తుందో చూడాలి.


## విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజు కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న, నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915

Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20


NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com